ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
కడప
జిల్లా వార్తలు
5
బుధవారం 9 ఏప్రిల్ 2025



ఆకట్టుకుంటున్న విద్యుద్దీపకాంతులు

# సింహవాహనంపై రాముడి దర్పవిలాసం



సింహవాహనంపై శ్రీరాముడు



స్వామి వారి ఊరేగింపును మొబైల్‌లో చిత్రీకరిస్తున్న మహిళ

- వైభవంగా కోదండరాముడి బ్రహ్మోత్సవాలు
- ఊరేగింపులో భారీగా పాల్గొన్న భక్తులు

ఒంటిమిట్ట, ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి) : కోదండరామ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా మంగళవారం రాత్రి కోదండరాముడు సింహవాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. గ్రామ పురవీధుల్లో స్వామివారిని ఊరేగించారు. ఈ సందర్భంగా భక్తులు కాయకర్పూరం సమర్పించి భక్తిని చాటుకున్నారు. స్వామివారి ఊరేగింపు వైభవంగా జరిగింది. భక్తజన బృందాలు, చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా మంగళవాయిద్యాల నడుమ కౌసల్యరాముని ఊరేగింపు కోలాహలంగా జరిగింది. ఉదయం 11 గంటలకు ఆలయంలో తిరుమంజనం వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాలు, పెరుగు, తేనె, చందనంతో స్వామివార్లకు కంకణబట్టర్ రాజేష్‌కుమార్ అభిషేకం చేశారు. ఉదయం కోదండరాముడు వటపత్రశాయి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. గ్రామ పురవీధుల్లో శ్రీరామచంద్రులు ఊరేగారు. భక్తజన కోలాటాలు, చెక్కభజనలు, మంగళ వాయిద్యాల నడుమ కేరళా వాయిద్యాల నడుమ స్వామివారు గ్రామ పురవీధుల్లో ఊరేగారు. వాహన సేవలో డిప్యూటీ ఈవో నటేష్‌బాబు, అధికారులు, హనుమంతయ్య, నవీన్, భక్తులు పాల్గొన్నారు.

## అధికారుల సమన్వయంతో విస్తృత ఏర్పాట్లు

- కల్యాణోత్సవానికి ముఖ్యమంత్రి రాక
- సమన్వయ సమావేశంలో టీటీడీ ఈవో శ్యామలరావు



కల్యాణ వేదిక వద్ద ఏర్పాట్లను పరిశీలిస్తున్న టీటీడీ ఈవో శ్యామలరావు, కలెక్టర్ శ్రీధర్, ఎస్పీ అశోక్‌కుమార్, టీటీడీ జేఈవో వీరబ్రహ్మం తదితరులు

జిల్లా అధికారులు, టీటీడీ అధికారుల సమన్వయంతో సీతారాముల కల్యాణోత్సవానికి విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు టీటీడీ ఈవో శ్యామలరావు తెలిపారు. మంగళవారం సాయంత్రం టీటీడీ పరిపాలనా భవనంలో కడప జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి, ఎస్పీ అశోక్‌కుమార్, జేఈవో వీరబ్రహ్మంతో కలిసి ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కల్యాణోత్సవానికి 11వ తేదీ సాయంత్రం 6 గంటలకు రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పట్టు వస్త్రాలను సమర్పించనున్నారని, కల్యాణ వేదిక వద్ద భక్తులు సౌకర్యవంతంగా కల్యాణాన్ని వీక్షించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఆలయ సమీపంలో సుమారు 3 వేల మంది భక్తులు వేచి ఉండేందుకు క్యూలైన్లో వెళ్లేందుకు జర్మన్ షెడ్‌లు ఏర్పాటు చేశామన్నారు. టీటీడీ విజిలెన్స్ నుంచి 350 మంది జిల్లా పోలీసులు, జిల్లా యంత్రాంగం నుంచి 2500 మంది భద్రతా సిబ్బందితో పటిష్ట భద్రత ఏర్పాటు చేశామన్నారు. 130 సీసీ కెమెరాలు, 20 డ్రోన్‌లను ఏర్పాటు చేశామన్నారు. కలెక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ కల్యాణోత్సవానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేస్తున్నదన్నారు. భద్రత, పార్కింగ్, అన్న ప్రసాదాల పంపిణీ, మరుగుదొడ్లు, నిరంతరం విద్యుత్ తదితర విభాగాలపై సమీక్షించి తగిన సూచనలు చేశామన్నారు. ఎస్పీ అశోక్‌కుమార్ మాట్లాడుతూ టీటీడీ విజిలెన్స్ జిల్లా పోలీసులతో కలిసి కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశామన్నారు. అంతకుముందుగా కల్యాణవేదిక ప్రాంగణాన్ని వీరు పరిశీలించారు. కార్యక్రమంలో సీఎం ప్రోగ్రాం సమన్వయకర్త పెద్దారి వెంకటేశ్, ఆర్డీవో జాన్‌ఇర్విన్, టీటీడీ అధికారులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 11న సీఎం చంద్రబాబు రాక

- ఒంటిమిట్టలో కల్యాణంలో పాల్గొననున్న సీఎం



కడప, ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి): ఒంటిమిట్టలో జరుగుతున్న కోదండరాముని ఉత్సవాల్లో భాగంగా ఈనెల 11న నిర్వహించనున్న కల్యాణ మహోత్సవానికి ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు సమర్పించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జిల్లాకు రానున్నారు. ఈ మేరకు కడప జిల్లా పర్యటన అధికారికంగా ప్రకటించాల్సి ఉంది. 11వ తేదీ శుక్రవారం సాయంత్రం సీఎం చంద్రబాబు 3.35 గంటలకు విజయవాడ నుంచి ప్రత్యేక విమానంలో బయలుదేరి 4.20కి కడప ఎయిర్‌పోర్టుకు చేరుకుంటారు. ఎయిర్‌పోర్టు నుంచి 4.30కు రోడ్డు మార్గాన బయల్దేరి ఒంటిమిట్ట టీటీడీ గెస్ట్‌హౌస్‌కు చేరుకుంటారు. 6.05కు గెస్ట్‌హౌస్ నుంచి బయల్దేరి 6.10కి కోదండరామ స్వామి దేవాలయం సందర్శిస్తారు. 6.10 నుంచి 6.15 వరకు పట్టువస్త్రాలు స్వామి వారికి సమర్పిస్తారు. 6.35కు కల్యాణ వేదిక వద్దకు చేరుకుంటారు. 6.45 నుంచి జరిగే కల్యాణంలో పాల్గొని పట్టువస్త్రాలు, తలంబ్రాలు అందించి కల్యాణంలో పాల్గొంటారు. 8.40కు టీటీడీ గెస్ట్‌హౌస్ చేరుకుని అక్కడే రాత్రికి బస చేస్తారు. 12న ఉదయం 8.50కి టీటీడీ గెస్ట్‌హౌస్ నుంచి బయలుదేరి 9.20కి కడప ఎయిర్‌పోర్టుకు చేరుకుని 9.30కు విజయవాడ బయలుదేరి వెళతారు.

# ఆసుపత్రిని అభివృద్ధి చేస్తాం

- అభివృద్ధి కమిటీ సమావేశంలో కలెక్టర్ శ్రీధర్




సూపరింటెండెంట్‌ను ప్రశ్నిస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే

ప్రొద్దుటూరు, ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి): ప్రొద్దుటూరు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని రూ.13.92 కోట్ల నాబార్డు నిధులు వెచ్చించి ఆధునాతన సౌకర్యాలతో అభివృద్ధి చేస్తామని కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో హెచ్‌డీసీ కో చైర్మన్ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి అధ్యక్షతన ఏర్పాటైన సమావేశంలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్, కలెక్టర్ శ్రీధర్ ముఖ్య అతిథిగా హాజరై వైద్య అధికారులు, అభివృద్ధి కమిటీ సభ్యులతో సమీక్షించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ సీపీ ఆనంద్‌బాబు హెడీసీ మీటింగ్ అజెండాపై విశ్లేషించారు. ఈ సమీక్షలో కలెక్టర్ మాట్లాడుతూ 40 వేలు వున్న ఓపీ 30 వేలకు తగ్గిందని, ఓపీ సేవలను మెరుగుపరచాలన్నారు. గైనకాలజీ ఆర్థోపెడిక్ విభాగాల్లో అందుతున్న సేవలపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఆసుపత్రిలో పారిశుధ్యం అధ్వానంగా వుందని, ప్రతిరోజు శ్రద్ధ పెట్టి పర్యవేక్షించాలన్నారు. గైనిక్ సంబంధించి ఎక్కువ కేసులు కడప రిమ్స్‌కు రెఫర్ చేస్తున్నారని, వాటిని తగ్గించి ఇక్కడే వైద్యసేవలు అందించాలన్నారు. ఆసుపత్రిలో కొందరు సిబ్బంది రోగుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, దీనిపై కఠినంగా వ్యవహరించి వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఆసుపత్రిలో వైద్యుల కొరతతో పాటు నర్సింగ్ స్టాఫ్ కొరత వుందని, అందువల్ల మూడు వార్డులకు ఒక నర్సు పర్యవేక్షించాల్సి వస్తుందని ఇన్‌చార్జ్ నర్సింగ్ సూపరింటెండెంట్ కలెక్టర్ దృష్టికి తెచ్చారు. అలాగే గైనకాజి వైద్యురాలు వాణిశ్రీ మాట్లాడుతూ గైనిక్ వైద్యురాల్లంతా సెలవులపై వున్నారని, తనపై పనిభారం అధికంగా వుందన్నారు. సీరియస్ కండీషన్స్ లోవున్న కేసులనే రిమ్స్‌కు రెఫర్ చేస్తున్నామని తెలిపారు. ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి మాట్లాడుతూ సిబ్బంది అందరిపై సూపరింటెండెంట్ పట్టు సాధించాలన్నారు. ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ త్యాగరాజురెడ్డి మాట్లాడారు. ఈ సమీక్షలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీకి సంబంధించి బద్వేలు శ్రీనివాసులరెడ్డి, డాక్టర్ పద్మజ, డాక్టర్ వరుణ్ కుమార్‌రెడ్డి టీడీపీ రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డిలు సలహా సూచనలు అందజేశారు. సమావేశంలో ఆర్‌డీవో సాయిశ్రీ, డీసీహెచ్‌ఎస్ హిమదేవి, డీఎంహెచ్‌వో నాగరాజు, మున్సిపల్ కమిషనర్ వి.మల్లికార్జున, తహసీల్దారు వండాడి గంగయ్య, ఏపీఎంసీఐడీసీ డీఈ నాగవెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భారత మహిళా జట్టుకు శ్రీచరణి ఎంపిక

- శ్రీలంకలో జరిగే వన్డే టోర్నమెంటులో స్థానం



ఎర్రగుంట్ల, ఏప్రిల్ 8(ఆంధ్రజ్యోతి): కడప జిల్లా ఆర్టీపీపీకి చెందిన శ్రీచరణి భారత మహిళా క్రికెట్ వన్డే జట్టుకు ఎంపికయ్యారు. ఎడమచేతి బ్యాట్స్ ఉమెన్‌గా, బౌలర్‌గా రాణిస్తూ ఆల్‌రౌండ్ ప్రతిభ కనబరుస్తున్నారు. ఆంధ్రాజట్టుకు ప్రాతినిధ్యం వహిస్తూ డబ్ల్యుపీఎల్‌కు ఢిల్లీ క్యాపిటల్స్‌కు ఎంపికైన శ్రీచరణిని ప్రస్తుతం భారత మహిళా వన్డే జట్టుకు బీసీసీఐ ఎంపిక చేసింది. శ్రీలంకలో జరిగే మూడు దేశాల వన్డే టోర్నమెంటులో పాల్గొనే 15 మంది జట్టులో ఈమె స్థానం సంపాదించారు. అంచలంచెలుగా ఎదుగుతూ భారత మహిళా జట్టులో సుస్థిర స్థానం చేరుకున్నారు. ఈమె భారత మహిళా జట్టుకు ఎంపిక కావడంతో సర్వత్రా హర్షం వ్యక్తం చేస్తున్నారు. శ్రీచరణి తండ్రి నల్లపురెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి ఆర్టీపీపీలో ఎలక్ట్రికల్ ఫోర్‌మెన్‌గా పనిచేస్తున్నారు. 10వ తరగతి వరకు ఆర్టీపీపీలోనే విద్యాభ్యాసం చేసిన శ్రీచరణి, ఇంటర్మీడియట్ హైదరాబాదులో పూర్తి చేశారు. ప్రస్తుతం వీరపునాయునిపల్లెలోని డిగ్రీ కళాశాలలో ఫైనల్ ఇయర్ చదువుతూ క్రికెట్‌లో జాతీయ మహిళా జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

### శ్రీచరణికి నారా లోకేశ్ అభినందనలు

ట్రై నేషన్ మహిళా క్రికెట్ సిరీస్‌కు ఎంపికైన కడపకు చెందిన ఏపీ మహిళా క్రికెటర్ ఎన్.శ్రీచరణిని ఎక్స్‌లో మంత్రి నారా లోకేశ్ అభినందించారు. ట్రై సిరీస్ వన్‌డే ఇంటర్నేషనల్‌లో చోటు దక్కించుకోవడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఇది ఆంధ్ర క్రికెట్‌కు బిగ్ మూమెంట్ అని పేర్కొన్నారు.

## ఉద్యోగులు, పెన్షనర్లకు మెరుగైన సేవలు

- కడప రీజనల్ ప్రావిడెంట్ ఫండ్ కమిషనరు రవితేజారెడ్డి

కడప, ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి): కడప ప్రాంతీయ ప్రావిడెంట్ ఫండ్ కార్యాలయ పరిధిలో పనిచేస్తున్న ఉద్యోగులకు, పెన్షనర్లకు ఇతర భాగస్వాములకు మెరుగైన సేవలు అందిస్తామని ఈపీఎఫ్‌వో కడప ప్రాంతీయ కమిషనరు సి.రవితేజారెడ్డి వెల్లడించారు. ఈయన రెండురోజుల క్రితమే బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉమ్మడి కడప, కర్నూలు, నెల్లూరు, చిత్తూరు, అనంతపురం జిల్లాల సభ్యులు ఈ కార్యాలయ పరిధిలోకి వస్తారన్నారు. 2024-25 సంవత్సరంలో వచ్చిన క్లెయిమ్‌లలో 4,47,738 క్లెయిమ్‌లు పరిష్కరించామని తెలిపారు. ఇవన్నీ 20 రోజుల్లోనే పరిష్కరించామని, మరింత మెరుగైన సేవలు అందిస్తామన్నారు.

# టీడీపీ జెండా రెపరెపలాడిద్దాం

- పులివెందులకు సీఎం చంద్రబాబు ప్రాధాన్యత
- చిన్నచిన్న వివాదాలు సహజమే
- మహానాడును విజయవంతం చేద్దాం
- జిల్లా ఇన్‌చార్జి మంత్రి సవిత



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఇన్‌చార్జి మంత్రి సవిత

పులివెందుల, ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి): వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ జెండాను రెపరెపలాడించడం ఖాయమని, పార్టీని విజయతీరాలకు చేరుద్దామని జిల్లా ఇన్‌చార్జి మంత్రి, రాష్ట్ర బీసీ సంక్షేమం, చేనేత, జౌళిశాఖ, ఏడబ్ల్యూఎస్ సంక్షేమ మంత్రి సవిత పేర్కొన్నారు. మంగళవారం పులివెందులలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో టీడీపీ కార్యకర్తల నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా మంత్రి పాల్గొని మాట్లాడుతూ కేవలం ఒక్కరోజు వ్యవధిలో పులివెందులలో సమావేశం ఏర్పాటు చేస్తున్నామని చెప్పినందుకే ఈ స్థాయిలో కార్యకర్తలు తరలిరావడం చూస్తే సంతోషంగా ఉందన్నారు. అయితే పార్టీలో చిన్నచిన్న వాదనలు సహజమేనని ఆమె అన్నారు. 30 ఏళ్ల అధికారం మాదే అన్న మాజీ సీఎం జగన్ ఆయన సొంత నియోజకవర్గంలో 93 వేల నుంచి 60 వేల మెజార్టీకి పడిపోయారని, వచ్చే ఎన్నికల్లో టీడీపీదే విజయమన్నారు. కాగా తమ ప్రభుత్వం కక్షసాధింపులకు దూరమని, పులివెందుల ప్రాంత కార్యకర్తలకు ఉన్న ఇబ్బందులను తొలగించేందుకు ముఖ్యమంత్రితో మాట్లాడతానన్నారు. అలాగే కడపలో నిర్వహించే టీడీపీ మహానాడు కార్యక్రమాన్ని ప్రతిఒక్కరూ విజయవంతం చేయాలని కోరారు. ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ త్వరలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను గెలిపించి సత్తా చాటుదామన్నారు. పులివెందుల ప్రాంతంలో గత ప్రభుత్వంలో చేపట్టిన అనేక అభివృద్ధి కార్యక్రమాలు ఆగిపోయాయని, ఐదేళ్లుగా ఈ ప్రాంతానికి చెందిన వ్యక్తి ముఖ్యమంత్రిగా ఉన్నా తాగునీటి సమస్య తీరలేదంటే ఆశ్చర్యంగా ఉందన్నారు. టీడీపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ 44వ పార్టీ ఆవిర్భావ దినోత్సవ మహానాడు కార్యక్రమాన్ని కడపలో నిర్వహిస్తున్నామని, పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసేందుకు కృషిచేయాలన్నారు. పులివెందులలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఒక్కతాటిపై నడవాలని, మీటింగ్‌లో గందరగోళం సృష్టించడం సరికాదన్నారు. అనంతరం నియోజకవర్గ ఇన్‌చార్జి మారెడ్డి రవీంద్రనాథరెడ్డి (బీటెక్ రవి) మాట్లాడుతూ గతంలో టీడీపీ ఇన్‌చార్జిగా ఉన్న సతీష్‌రెడ్డి రాజీనామా చేసిన సమయంలో పది మందితో ప్రెస్‌మీట్ పెట్టడానికి కూడా ఇబ్బందిగా ఉండేదని, కానీ ఈరోజు ఇంత పెద్దఎత్తున కార్యకర్తలు తరలిరావడం శుభపరిణామమన్నారు. అనంతరం టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారధిరెడ్డి, లింగాల నాయకుడు విశ్వనాథరెడ్డి, వెంకటరామిరెడ్డి, శివమోహన్‌రెడ్డి తదితర నాయకులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పోరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, షబ్బీర్, జోగిరెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

### మంత్రి ఎదుటే ఎమ్మెల్సీపై దాడికి యత్నం

జిల్లా ఇన్‌చార్జి మంత్రి సవిత ఎదుటే ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డిపై దాడికి యత్నం జరిగింది. మంగళవారం కార్యకర్తల సమీక్ష సమావేశం ప్రారంభం కాకముందే వేములకు చెందిన టీడీపీ నాయకుడు పార్థసారధిరెడ్డి సోదరుడు శేషారెడ్డి వేదికపైకి దూసుకురావడంతో వెంటనే రామగోపాల్‌రెడ్డి తేరుకొన్నారు. దీంతో ఇరువర్గాల వారు వేదికపైకి దూసుకురావడంతో ఇరువర్గాల మధ్య తోపులాట జరిగింది. వెంటనే మంత్రి సవిత, శ్రీనివాసరెడ్డిలు గట్టిగా మందలించారు. పోలీసులు కలుగజేసుకుని చెదరగొట్టారు. శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ క్రమశిక్షణ కలిగిన టీడీపీ కుటుంబంలో ఇలాంటి వాటికి తావులేదని హెచ్చరించారు. అనంతరం ఘర్షణ సద్దుమణిగి సమావేశం ప్రారంభం కావడంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు.



కార్యకర్తలను మందలిస్తున్న మంత్రి సవిత, శ్రీనివాసరెడ్డి

# వంటగ్యాస్‌పై బాదుడే.. బాదుడు..!

- ఒక్కో సిలిండరుపై రూ.50 పెరుగుదల
- జిల్లా ప్రజానీకంపై నెలకు రూ.20 కోట్లు భారం
- రూ.911కు చేరిన సిలిండరు



**కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్ వినియోగదారుల నడ్డి విరిచింది. గృహావసరాలకు వినియోగించే 14.2 కిలోల ఎల్‌పీజీ సిలిండర్ ధరను ఏకంగా రూ.50 మేర పెంచింది. ఈ పెంపు సాధారణ వినియోగదారులకే కాకుండా ఉజ్వల పథకం లబ్ధిదారులకు కూడా వర్తిస్తుంది. కొత్త ధరలు మంగళవారం (8వ తేదీ) నుంచి అమల్లోకి వస్తాయని మోదీ సర్కార్ తెలిపింది. ధరల పెంపుతో జిల్లా ప్రజానీకంపై నెలకు రూ.20 కోట్ల భారం పడనుంది. మొన్నటి వరకు రూ.861 ఉన్న సిలిండర్ ధర రూ.911కు చేరింది. ఇప్పటికే పెరిగిన నిత్యావసర ధరలతో సామాన్యులు అల్లాడుతుండగా పెంచిన గ్యాస్‌బండ మోతతో మూలిగే నక్కపై తాటికాయ పడ్డ చందంగా తయారైంది.**

పులివెందులటౌన్, ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి): ఉదయం లేచింది మొదలు వంటగ్యాస్ లేనిదే ఏ పనీ కాదు. ఒకప్పుడు కట్టెల పొయ్యి మీద వంటలు చేసుకునే వారు. ప్రస్తుతం అలాంటి పరిస్థితి దాదాపుగా లేదు. ప్రజలు గ్యాస్ వినియోగానికి అంతలా కనెక్ట్ అయిపోయారు. అలాంటి గ్యాస్‌బండపై కేంద్ర ప్రభుత్వం బాదుడే బాదుడు కొనసాగిస్తోంది. ప్రతి నెలా మొదటి వారంలో చమురు సంస్థలు గ్యాస్ ధరలను సవరిస్తూ ఉంటాయి. ఈ నేపథ్యంలో తాజాగా సిలిండరుపై రూ.50 అదనపు భారం వేసింది. జిల్లాలో నిన్నటి వరకూ ఒక్కో సిలిండరు ధర రూ.861 ఉండగా, మంగళవారం నుంచి రూ.911కు చేరింది. జిల్లా వ్యాప్తంగా 55 గ్యాస్ ఏజన్సీలుండగా, 8,12,013 కనెక్షన్లు ఉన్నాయి. నెలకు 4 లక్షల నుంచి 4.50 లక్షల సిలిండర్లు వినియోగిస్తున్నారు. అంటే ఒక్కో సిలిండరుపై రూ.50 పెంచడంతో జిల్లా ప్రజానీకంపై నెలకు రూ.20 కోట్లు మేర భారం పడనుంది. అదే ఏడాదికి అయితే రూ.240 కోట్లు భారం పడింది.

### సిలిండరు అంటేనే భయం

ఇప్పటికే పెరిగిన ధరలతో ప్రజానీకం గ్యాస్ వినియోగించాలంటేనే భయపడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇప్పుడు తాజాగా చమురు సంస్థలు నష్టాలబాట పట్టడంతో కేంద్ర ప్రభుత్వం సిలిండరును ధరను పెంచింది. సాధారణంగా ఎంత పెంచినా రూ.5 నుంచి 10 ఉంటుంది. కానీ కేంద్ర ప్రభుత్వ పరిధిలో చమురు సంస్థలు రూ.50 పెంచడం ద్వారా కొనుగోలు చేయాలంటేనే భయపడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీని పూర్తిగా ఎత్తివేసింది. ఇక ప్రజలకు తిరిగి కట్టెల పొయ్యి దిక్కనే పరిస్థితి వచ్చిందని గృహిణులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్యాస్‌తో పాటు డీజలు, పెట్రోలుపై కూడా భారం మోపినప్పటికీ ఈ భారం కంపెనీలు బరాయిస్తాయని చెప్పడం వినియోగదారులకు కొంత ఊరటనిచ్చింది. రానున్న రోజుల్లో ఎటువంటి ధరలు పెంపు ఉంటుందోనని సామాన్యులు ఆందోళన చెందుతున్నారు. సిలిండరు రవాణా ఛార్జీలు అంటూ గ్యాస్ ఏజన్సీ నిర్వాహకులు అదనంగా రూ.40 వసూలు చేస్తున్నారు. దీంతో వినియోగదారులకు మరింత భారం పడుతుంది.

### వంట గ్యాస్ ధర పెంపు పెనుభారం



ప్రభుత్వం వంట గ్యాస్ ధర అదనంగా రూ.50 పెంచి సామాన్యులపై పెనుభారం మోపింది. మాలాంటి రోజువారి కూలీ పనులు చేసుకునే కుటుంబాల్లో పెరిగిన ధరలు తీవ్ర ప్రభావం చూపుతాయి. వెంటనే ప్రభుత్వం పెంచిన ధరను తగ్గించాలి.

- లక్ష్మీదేవి, గృహిణి, పులివెందుల

### సామాన్యుల జీవితాల్లో కుంపటి



కేంద్ర ప్రభుత్వం సామాన్యుల జీవితాల్లో కుంపటి పెట్టింది. స్త్రీలను మహాశక్తిగా మార్చుతామంటూనే మహిళల నెత్తిపైన భారం మోపింది. మహిళల అభ్యున్నతికి పాటుపడడం అంటే ఇదేనా.

- షమీనా, గృహిణి, పులివెందుల

# పాతాళానికి దోస ధరలు

- నష్టాల ఊబిలో రైతులు
- మొదట టన్ను రూ.22 వేలు
- ప్రస్తుతం రూ.4 వేలు

రైల్వేకోడూరు, ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి): దోస పంటపై రైతులు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. అప్పులు తీరిపోతాయని ఆశపడ్డారు. ఉన్నపళంగా ధరలు పతనమయ్యాయి. వివరాల్లోకి వెళితే.... రైల్వేకోడూరు, ఓబులవారిపల్లె, చిట్వేలి, పెనగలూరు, పుల్లంపేట మండలాల్లో ఈ ఏడాది కుందన్, కోహినూర్ అనే రకాల దోసను రైతులు సాగు చేపట్టారు. పంట దిగుబడి ఆశించిన విధంగానే వచ్చింది. మొదటిగా టన్ను రూ. 22వేలు ధర పలికింది. ఉన్నపళంగా ధరలు టన్ను రూ.7వేలు, 6 వేలు వరకు తగ్గిపోయాయి. ప్రస్తుతం రూ.4వేలకు పడిపోయాయి. దీంతో కోసే వారు లేక రైతులు కాయలను చేలోనే వదిలేస్తున్నారు. ఈ సారి పండిన పంట రుచి, వాసన, రంగు, తీపి ఉంది. అయినా ధరలు మాత్రం లేవు. దీంతో పెట్టుబడి రాలేదని రైతులు దిగాలు చెందుతున్నారు. దోసతో కష్టాలు తీరిపోతాయని, అనుకున్న ధరలు రాలేదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. లోడింగ్ చేసేందుకు టన్నుకు రూ.700 తీసివేస్తారు. టన్నుకు షూట్ ప్రకారంగా 50 కిలోల కాయలు తీసివేస్తారు. ప్రస్తుతం టన్ను రూ.5000 ఉండగా రైతుకు చేతికి వచ్చేది రూ.4000 మాత్రమే. మొదటి కోతకు మాత్రమే ఎక్కువ ధరలు ఉన్నాయి. రెండో కోతకు ధరలు లేవని వ్యాపారులు, దళారులు చెప్పడంతో కోతలు చాలా చోట్ల ఆగిపోయినాయి. రైతులు వ్యాపారుల దగ్గర నుంచి పెట్టుబడి తీసుకుని వచ్చి సాగుకు ఖర్చు చేశారు. అయితే ఆశించిన ధరలు లేకపోవడంతో వడ్డీలు పెరుగుతున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రైల్వేకోడూరు మండలంలో 500 ఎకరాలు, ఓబులవారిపల్లె మండలంలో 400 ఎకరాలు, చిట్వేలి మండలంలో 300 ఎకరాలు, పుల్లంపేట మండలంలో 300 ఎకరాలు, పెనగలూరు మండలంలో 250 ఎకరాల్లో దోస సాగు చేసినట్లు తెలుస్తోంది. ఎకరా దోస సాగు ఖర్చు కూలీలు, దున్నకాలు, ఎరువులు, మల్చింగ్‌షీట్, మందులు తదితర వాటికి రూ. 80వేల నుంచి రూ.1లక్ష వరకు వస్తుందని రైతులు తెలిపారు. ఎకరాకు 200 గ్రాముల విత్తనాలు అవసరమని, కిలో విత్తనాలు రూ.54,000 అవుతుందన్నారు. రైల్వేకోడూరు నుంచి దోస కాయలను తమిళనాడు, విజయవాడ, హైద్రాబాద్, కేరళ, బెంగుళూరు తదితర ప్రాంతాలకు ఎగుమతి చేశారు. ప్రస్తుతం కోతలు జరగడం లేదు. స్థానికంగా రైతులు కోసి చిరు వ్యాపారులకు అమ్ముతున్నారు.


కోసేవారు లేక పొలంలోనే కుందన్ దోసకాయలు


కోసిన కాయలను లోడింగ్‌కు తీసుకెళ్తున్న కూలీలు

### దోస రైతు అతలాకుతలం



పెట్టిన పెట్టుబడులు వస్తాయని ఆశించాం. పంట దిగుబడి బాగా వచ్చింది. లాభాలు వస్తాయని అనుకున్నాం. మొదటి కోతకు టన్నుకు రూ.22,000 వచ్చింది. రెండో కోత కు ధరలు పడిపోయాయి. రంజాన్ మాసంలో ఎక్కువగా డిమాండ్ ఉంటుందని అనుకున్నాం. అయితే ధరల ఇంత స్థాయిలో పడిపోతాయని అనుకోలేదు.

-జి.సురేష్‌రాజు, రైతు, అనంతరాజుపేట

### పెట్టిన ఖర్చులు కూడా రాలేదు



పెట్టిన ఖర్చులు కూడా రాలేదు. దోసలో ఎక్కువగా లాభాలు వస్తాయని అనుకున్నాం. నియోజకవర్గ వ్యాప్తంగా రైతులు అందరూ దోస పంటను వేశారు. దళారులు రైతులను మోసం చేస్తున్నారు. ఈ వ్యవస్థ లేకుంటే చాలా వరకు రైతులు బాగుపడతారు.

- జి.వెంకటసుబ్బయ్య, రైతు, శింగిరివారిపల్లె

## నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యం

- మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి


సీసీ రోడ్డును ప్రారంభిస్తున్న మంత్రి రాంప్రసాద్‌రెడ్డి

చిన్నమండెం, ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వండాడి గ్రామం గొర్లముదివేడు క్రాస్ నుంచి తూర్పుపల్లె వరకు కోటి రూపాయలతో నిర్మించిన నూతన తారు రోడ్డును మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలోనే రాయచోటి నియోజకవర్గాన్ని ఆదర్శంగా అభివృద్ధి చేసి ఈ ప్రాంత ప్రజల చిరకాల కోరిక నెరవేర్చడం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలోని రాయచోటి, సంబేపల్లె, గాలివీడు, లక్కిరెడ్డిపల్లె, రామాపురం, చిన్నమండెం 6 మండలాలకు రూ.450 కోట్లు ఖర్చు చేసి వెలిగల్లు ప్రాజెక్టు నుంచి నీటి సరఫరా చేసి మంచినీటి సమస్యను పరిష్కరిస్తామన్నారు. వైసీపీ ప్రభుత్వంలో రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి ఎటువంటి అభివృద్ధి పనులు చేయలేదని, కేవలం 9 నెలల కాలంలోనే రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రిని వంద నుంచి 150 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేశామన్నారు. త్వరలో రూ.350 కోట్లతో హంద్రీ-నీవా కాలువల ద్వారా ఈ ప్రాంతానికి సాగునీరు అందజేస్తామని తెలిపారు. రాబోయే రోజుల్లో ప్రతి గ్రామానికి సిమెంటు రోడ్లు, డ్రైనేజీ కాలువలు, వీధి లైట్లు, మంచినీటి సదుపాయం తదితర అన్ని మౌలిక వసతులు కల్పించి రాయచోటి నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా మంత్రికి వండాడి గ్రామ ప్రజలు గజమాలతో ఘనస్వాగతం పలికారు. అనంతరం పూజా కార్యక్రమాలు నిర్వహించి రిబ్బన్ కట్ చేసిన నూతన తారు రోడ్డును మంత్రి ప్రారంభించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అభివృద్ధిలో బీజేపీదే కీలకపాత్ర

- బీజేపీ రాష్ట్ర కోఆపరేటివ్‌సెల్ కన్వీనర్ గోపాల్‌రెడ్డి

బి.కొత్తకోట, ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర అభివృద్ధిలో బీజేపీది కీలకపాత్ర అని ఆ పార్టీ కో ఆపరేటివ్ సెల్ రాష్ట్ర కన్వీనర్ ఎస్.గోపాల్‌రెడ్డి తెలిపారు. మంగళవారం బి.కొత్తకోట మండలంలోని అమరనారాయణపురంలో తంబళ్లపల్లె నియోజకవర్గ స్థాయి క్రియాశీలక సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ సిద్ధాంతాలను గ్రామీణ స్థాయి ప్రజల్లోకి ఎలా తీసుకువెళ్లాలనే విషయాలను వివరించారు. రాష్ట్ర గిరిజన మోర్చా కోకన్వీనర్ కావాడి రవీంద్ర మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి పనులకు కేంద్ర ప్రభుత్వం ఖర్చు చేస్తున్న నిధులపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. రాష్ట్రంలో బీజేపీ భాగస్వామ్యంతో కూటమి ప్రభుత్వం అధికారంలో ఉందని, ప్రతి మండలంలోనూ ప్రభుత్వ కార్యక్రమాలలో బీజేపీకి భాగస్వామ్యం ఉండేలా కార్యకర్తలు దృష్టి పెట్టాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల కృష్ణమూర్తి, నాయకులు పిల్లాస్వామి, శోభ, శంకర్‌రెడ్డి, మండలకన్వీనర్లు జయరామిరెడ్డి, శ్రీకాంత్, వెంకట్రమణ, గుణశేఖర్, రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇళ్ల స్థలాలు క్రమబద్ధీకరించుకోండి

- సబ్‌కలెక్టర్ మేఘస్వరూప్


విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న సబ్‌కలెక్టర్

మదనపల్లెటౌన్, ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబరు 30 ప్రకారం అభ్యంతరం లేని ఇళ్ల స్థలాలను క్రమబద్ధీకరించుకునే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సబ్‌కలెక్టర్ మేఘస్వరూప్ సూచించారు. మంగళవారం స్థానిక సబ్‌కలెక్టరేట్ పీజీఆర్ఎస్ భవనంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2025 జనవరి 29న రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో 30 విడుదల ప్రకారం అభ్యంతరం లేని ప్రభుత్వ స్థలాలను క్రమబద్ధీకరించుకోవచ్చన్నారు. 2019 అక్టోబరు 15కు ముందు మహిళలు ప్రభుత్వ స్థలాల్లో ఇళ్లు నిర్మించుకుని నివాసం ఉండాలన్నారు. ఇటుకలు, మోల్డింగ్ లేదా రేకుల పైకప్పు తప్పనిసరిగా ఉండాలన్నారు. దీంతో పాటు ఆ ఇంటి పన్ను, విద్యుత్ మీటర్ బిల్లులు, కొళాయి పన్నులు లేదా రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ ఉండాలన్నారు. ఏడాదికి రూ.1.20 లక్షల లోపు ఆదాయం ఉండాలని, మూడు ఎకరాల మడి, లేదా 10 ఎకరాల చేను ఉండొచ్చన్నారు. ఆదాయపన్ను చెల్లించే వారు, నాలుగు చక్రాల వాహనం వున్న మహిళలు అనర్హులన్నారు. వీటితో పాటు దరఖాస్తు చేసుకునే మహిళ పేరుతో సొంత ఇళ్లు ఉండకూడదన్నారు. పై నిబంధనల మేరకు అర్హులైన వారు గ్రామ సచివాలయంలో, మీ సేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. బీపీఎల్ స్థాయిలో వున్న మహిళలకు 150 గజాల లోపు స్థలానికి ఉచితంగా రిజిస్ట్రేషన్ చేయిస్తారని, 150 నుంచి 300 చదరపు గజాల లోపు స్థలం వుంటే స్థలం బేసిక్ ధరలో 15శాతం రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించాలన్నారు. 300 నుంచి 450 చదరపు గజాల స్థలం ఉంటే 50 శాతం రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించాలన్నారు. ఏపీఎల్ స్థాయి వారైతే 200 శాతం మార్కెట్ ధర చెల్లించి క్రమబద్ధీకరించుకోవచ్చన్నారు. ఈ అవకాశం 2025 డిసెంబరు 31 వరకు మాత్రమే ఉంటుందన్నారు. వివరాలకు ఆయా మండలాల తహసీల్దార్ కార్యాలయాల్లో తెలుసుకోవచ్చని సబ్‌కలెక్టర్ చెప్పారు.

## రేపు విద్యుత్ లోక్‌అదాలత్


మాట్లాడుతున్న విద్యుత్ శాఖ ఈఈ రాజశేఖర్

రాజంపేట, ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి): రాజంపేట డివిజనల్ విద్యుత్ కార్యాలయం నందు 10వ తేదీ గురువారం ప్రత్యేక విద్యుత్ అదాలత్ జరుగుతుందని ఈఈ ఎస్.రాజశేఖర్ తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ లోక్‌అదాలత్ చైర్‌పర్సన్ విశ్రాంత జడ్జి శ్రీనివాసు అంజనేయమూర్తి, ఆర్థిక సభ్యుడు కె.రామ్మోహన్‌రావు, సాంకేతిక సభ్యుడు అంజనికుమార్, స్వాతంత్ర్య సభ్యులు విజయలక్ష్మి ఆధ్వర్యంలో ఈ అదాలత్ జరుగుతుందన్నారు. రాజంపేట పట్టణం రూరల్, పెనగలూరు, పుల్లంపేట, కోడూరు, చిట్వేలి, ఓబులవారిపల్లె నందలూరు మండలాల పరిధిలోని వినియోగదారులు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ విద్యుత్ సమస్యను పరిష్కరించుకోవాలన్నారు. పదో తేదీ ఉదయం 11.30 నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు.

## కవ్వింపు చర్యలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోండి

- వన్‌టౌన్ ఎస్ఐకి ఫిర్యాదు చేసిన వైసీపీ నేతలు

కడపక్రైం, ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి): కవ్వింపు చర్యలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని వైసీపీ నేతలు పోలీసులను కోరారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ మాజీ డిప్యూటీ సీఎం సోదరుడు అహ్మద్‌బాషాను బాంబేలో కడప పోలీసులు అరెస్టు చేశారంటూ వారి ఇంటి సమీపంలో టీడీపీ నేతలు బాణాసంచాను పేల్చడంతో పాటు స్వీట్లు పంచారని వైసీపీ నేతలు నాగయ్య, యానాదయ్యతో పాటు పలువురు కడప వన్‌టౌన్ ఎస్ఐ అమర్‌నాథరెడ్డికి మంగళవారం ఫిర్యాదు చేశారు. వీరిలో టీడీపీకి చెందిన సుబ్బారెడ్డి, యువరాజ్, పటాన్ ఖాజాపీర్, జియావుద్దీన్, రాజా, ఆరిఫ్, ఫైజల్ మరో రెండువందల మంది ఉన్నారని, నగరంలో పోలీసు 30 యాక్టు అమలులో ఉన్నా వారంతా కవ్వింపు చర్యలకు పాల్పడడం ఏమిటని ప్రశ్నించారు. వీరిపై కేసు నమోదు చేయాలని కోరారు.


ఎస్ఐ అమర్‌నాథ రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న వైసీపీ నేతలు

## జ్వరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- జిల్లా మలేరియా నివారణ అధికారి రామచంద్రారెడ్డి


కార్తికేయనగర్‌లో మురికినీటి కుంటను పరిశీలిస్తున్న మలేరియా నివారణ అధికారి

సుండుపల్లె, ఏప్రిల్ 8(ఆంధ్రజ్యోతి): జ్వరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నమయ్య జిల్లా మలేరియా నివారణ అధికారి రామచంద్రారెడ్డి తెలిపారు. మంగళవారం సుండుపల్లె, రాయవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్లు, వైద్య సిబ్బందితో సమావేశం నిర్వహించారు. కీటక జనిత వ్యాధులు మలేరియా, డెంగ్యూ, ఫైలేరియా, చికెన్‌గునియా, మెదడు వాపు జ్వరాలు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, డ్రైడే సర్వే, వెక్టార్ కంట్రోల్ యాప్‌ల ద్వారా మురికినీటి కాలువలు మురికి గుంటల్లో దోమల లార్వా వృద్ధి చెందకుండా ఉండుటకు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. జ్వరాలపైన ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. అనంతరం ఆసుపత్రిలోని రికార్డులను, ల్యాబ్ నిర్వహించే గదిని పరిశీలించారు. మండల కేంద్రంలోని కార్తికేయ నగర్‌లో ఇండ్ల మధ్యలో ఉండే మురికికుంటను పరిశీలించారు. ఈ విధంగా ఇండ్ల మధ్యలో మురికినీటి కుంటలు ఉండడం వలన దోమలు అధికమై రోగాల బారిన పడే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్‌యూనిట్ ఆఫీసర్ జయరామయ్య, డాక్టర్ ఫర్హాఖానం, రాయవరం వైద్యాధికారి శేఖర్‌రెడ్డి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యామిత్ర స్టాక్ పాయింట్ సందర్శన

రాయచోటిటౌన్, ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రమైన రాయచోటి పట్టణంలోని నేతాజీ సర్కిల్‌లో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలను మంగళవారం రాష్ట్ర పరిశీలకుడు డాక్టర్ పెంచలయ్య సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర పథకంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసించే విద్యార్థులకు అవసరమైన 9 రకాల వస్తువులతో పాటు గిఫ్టులు ఇవ్వడానికి ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభం రోజునే విద్యార్థులకు ఈ కిట్లు ఇవ్వనున్నట్లు తెలిపారు. మండలానికి సంబంధించిన విద్యార్థులకు అందరికీ పాఠ్యపుస్తకాలు, నోటుపుస్తకాలు, యూనిఫామ్, బ్యాగ్, షూసాక్స్, బెల్టులు మండల కేంద్రానికి నేరుగా చేరవేస్తామన్నారు. ఎంపికైన మండల స్టాక్ పాయింట్లు అనువుగా ఉన్నాయా లేదా అని పరిశీలిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 14 నుంచి స్టాక్ పాయింట్లకు వస్తువులు ఒక్కొక్కటిగా చేరవేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా విద్యాశాఖ అధికారి సుబ్రమణ్యం, జిల్లా ప్రత్యామ్నాయ పాఠశాలల సమన్వయ కర్త ఉలవల వెంకట్రామయ్య, మండల విద్యాశాఖ అధికారులు బాలాజీనాయక్, వెంకటశివారెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్, ఎంఐఎస్ కోఆర్డినేటర్ అలీ, సీఆర్పీలు పాల్గొన్నారు.

## విశిష్ట సంఖ్య లేకుంటే రాయితీలు అందవు

- జిల్లా వ్యవసాయశాఖ అధికారి చంద్రానాయక్


వ్యవసాయశాఖ మండల అధికారులకు సూచనలిస్తున్న డీఏవో

మదనపల్లెటౌన్, ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి): ఫార్మర్ రిజిస్ట్రేషన్ నెంబర్ లేకుంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాయితీలు అందవని డీఏవో చంద్రానాయక్ తెలిపారు. మంగళవారం స్థానిక సీఎల్ఆర్సీ భవనంలో డివిజన్‌లోని ఏవోలు, ఏఈవోలతో ఆయన మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా 1.78లక్షల మంది రైతులుండగా, 77 శాతం మంది రైతులు మాత్రమే విశిష్ట సంఖ్య నమోదు చేయించుకున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన లక్ష్యం ప్రకారం 85 శాతం మంది రైతులు విశిష్ట సంఖ్య పొందితేనే రిజిస్ట్రేషన్ చేయించుకున్న రైతులం దరికీ రాయితీలు వర్తిస్తాయన్నారు. ముఖ్యంగా పీఎం కిసాన్ యోజన పథకం ద్వారా ఇప్పటికి 19 ఇన్‌స్టాల్‌మెంట్లు వచ్చాయని ఈ ఏడాది 20వ ఇన్‌స్టాల్‌మెంట్ వస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం రూ.6 వేలు, రాష్ట్ర ప్రభుత్వం రూ.14 వేలు కలిపి మొత్తం రూ.20 వేలు కిసాన్ యోజన పథకం కింద అందుతుందన్నారు. విశిష్ట సంఖ్య పొందిన రైతులకు మాత్రమే ఈ పథకం వర్తిస్తుందన్నారు. వ్యవసాయ యాంత్రీకరణ పథకానికి ప్రభుత్వం రూ.2.20 కోట్ల నిధులు మంజూరు చేస్తే ఇప్పటి వరకు రూ.1.20 కోట్లు మాత్రమే రైతులు వినియోగించుకున్నారన్నారు. రెండు సీజన్లతో వాతావరణ పరిస్థితులు అనుకూలించకపోవడంతో మూడో సీజన్‌లో కూడా సాగుకు ప్రభుత్వం వెసులుబాటు కల్పిస్తోందన్నారు. దీనికి రైతులకు 50 శాతం రాయితీతో వేరుశనగ విత్తనాలు పంపిణీ చేసే అవకాశం ఉంటుందన్నారు. సమావేశంలో ఏడీఏ శివశంకర్, ఏవోలు పాల్గొన్నారు.

## బస్సు ఢీకొని వృద్ధుడికి తీవ్రగాయాలు

రాజంపేటటౌన్, ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి): రాజంపేట పాతబస్టాండులో స్థానిక డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు మంగళవారం రాత్రి మీరావల్లి అనే వృద్ధుడిని ఢీకొంది. ఈ సంఘటనలో మీరావల్లి కాలికి తీవ్రగాయాలయ్యాయి. పోలీసులు ఆయన్ను రాజంపేట ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ఉద్యానంతో ఉద్దీపనం

- ఉపాధి హామీ పథకంలో ఉద్యాన పంటలకు ప్రోత్సాహకాలు
- దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న రైతుల ఆర్థికాభివృద్ధే లక్ష్యం
- మామిడికి ప్రత్యామ్నాయాలపై దృష్టి

పీలేరు, ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి): ఉద్యాన పంటల ద్వారా రైతుల జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఉపాధి హామీ పథకం నిధుల ద్వారా 25 రకాల పండ్ల తోటల పెంపకానికి ప్రోత్సాహకాలు అందిస్తోంది. గతంలో మామిడికే పరిమితమైన ఈ ప్రోత్సాహకాలను ప్రస్తుతం అనేక పంటలకు అందిస్తూ రైతుల్ని చైతన్యవంతుల్ని చేస్తోంది. తోటల సాగు పథకం ద్వారా గ్రామీణ కుటుంబాలకు ఉపాధి అవకాశాలు అందించడంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా స్థిరమైన తోటల సాగు విధానాలను ప్రోత్సహించడమే లక్ష్యంగా ముందుకు సాగుతోంది. 0.25 ఎకరాల నుంచి 5 ఎకరాల వరకు పలు పండ్ల తోటలు సాగు చేసుకునే ఆసక్తి ఉన్న రైతుల్ని గుర్తించి వారిని చైతన్యవంతుల్ని చేయాలని ఉపాధి సిబ్బందిని ఆదేశించింది.


పీలేరులో మామిడి తోటలు


రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏపీవో అశోక్ (ఫైల్)

### ఎవరు అర్హులు

- షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగలకు చెందిన రైతులు
- దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నవారు
- ఉపాధి హామీ కార్డు కలిగిన చిన్న, సన్నకారు రైతులు
- సంచార జాతులకు చెందినవారు
- డీనోటిఫైడ్ తెగలకు చెందినవారు
- భూసంస్కరణల లబ్ధిదారులు
- ప్రధాన మంత్రి ఆవాస యోజన లబ్ధిదారులు
- అటవీ నివాసులు
- ప్రత్యేక ప్రతిభావంతులు కలిగిన కుటుంబాలు
- మహిళల నేతృత్వం కలిగిన కుటుంబాలు

### దరఖాస్తు చేసుకునే విధానం

ఆసక్తి గల రైతులు తమ గ్రామ ఫీల్డు అసిస్టెంటును గానీ, మండల కేంద్రాల్లో ఉండే ఉపాధి హామీ పథకం కార్యాలయంలో సంప్రదించాలి. జూన్ మాసం ఆఖరు వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. లబ్ధిదారులను గ్రామసభల ద్వారా ఎంపిక చేస్తారు. ఈ పథకం ద్వారా 2024-25 ఆర్థిక సంవత్సరంలో పీలేరు మండలంలో అధికారులు 129 మంది రైతుల ద్వారా 283 ఎకరాల్లో వివిధ పండ్ల తోటలను సాగు చేయించారు. 2025-25 సంవత్సరంలో 150 ఎకరాల్లో కొత్త తోటలు సాగు చేయించాలని అధికారులు నిర్ణయించారు.

### అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి



చిన్న, సన్న కారు రైతులు పండ్ల తోటల పెంపకం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి. పండ్ల తోటల సాగుపై ఆసక్తి ఉన్నప్పటికీ ఆర్థిక స్తోమత లేని వారికి ఈ పథకం చక్కని అవకాశం. ఆసక్తి గల వారు వీలైనంత త్వరగా సంప్రదిస్తే వారికి కావాల్సిన సహకారం అందిస్తాం.

- అశోక్‌రెడ్డి, ఏపీవో, ఉపాధి హామీ పథకం

| వివిధ పండ్ల తోటలు, మూడేళ్ల వరకు ఒక ఎకరాకు లభించే ప్రోత్సాహకాలు | |
|---|---|
| జాఫ్రా (సింధూరీ, లిప్‌స్టిక్ చెట్టు అనోటా అని కూడా పిలుస్తారు) | రూ.1,36,871 |
| అవకాడో | రూ.1,16,254 |
| సిల్వర్ ఓక్ | రూ.1,52,295 |
| పనస | రూ.67,163 |
| ఆయిల్ పామ్ | రూ.55,771 |
| కకోవా (చాక్లెట్) | రూ.1,59,133 |
| రబ్బర్ ప్లాంటేషన్ | రూ.1,75,485 |
| ఆపిల్ బేర్ (రేగు పండు) | రూ.1,26,186 |
| రోజా పువ్వు | రూ.62,355 |
| మల్లె పూలు | రూ.55,124 |
| మునగ | రూ.27,515 |
| మామిడి | రూ.1,09,950 |
| జీడి పప్పు | రూ.98,684 |
| స్వీట్ ఆరెంజ్ | రూ.1,37,750 |
| ఆసిడ్ లైమ్ | రూ.1,46,311 |
| జామ | రూ.1,46,311 |
| తైవాన్ జామ | రూ.2,51,224 |
| సపోట | రూ.95,584 |
| కొబ్బరి | రూ.99,183 |
| నేరేడు | రూ.68,163 |
| చింత | రూ.68,403 |
| సీతాఫలం | రూ.2,14,178 |
| దానిమ్మ | రూ.2,16,417 |
| అంజీర | రూ.1,67,324 |
| డ్రాగన్ ఫ్రూట్ | రూ.2,00,714 |

# 'ఓపి'క ఉండాల్సిందే...

● వేధిస్తున్న సర్వర్ సమస్య ● గంటల తరబడి నిరీక్షణ
● సర్వజన ఆసుపత్రిలో రోగులకు కష్టాలు

కడప సెవెన్ రోడ్స్, ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి): కడప ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి (రిమ్స్) సమస్యలతో సతమతమవుతూనే ఉంది. రోజుకో సమస్యతో రోగులకు నరకయా తన చూపుతోంది. 2006లో ఆసుపత్రి ప్రారంభించినపుడు ఏర్పాటు చేసిన వ్యవస్థలతోనే నెట్టుకొస్తున్నారు. రోజురోజుకు వైద్యం కోసం వచ్చే రోగుల సంఖ్య పెరుగుతోంది. జిల్లా నలుమూలల నుంచే కాకుండా చుట్టుపక్కల జిల్లాల నుంచి సైతం రోగులు వైద్యం కోసం ఇక్కడకు వస్తుంటారు. ప్రతి రోజు సుమారు 1200 నుంచి 1500 ఓపీ తీసు కుంటారు. సాధారణ వైద్య పరీక్ష కోసం వచ్చే వారితో పాటు అదనంగా సదరం సర్టిఫికెట్లు పొందేందుకు వచ్చేవారు ఉంటారు. వీరందరితో ప్రతి రోజు సర్వజన ఆసుపత్రి కిటకిటలాడుతూ ఉంటుంది. ఈ రద్దీకి సరిపడా ఓపీ కౌంటర్లు లేకపోవడం, రోగులకు తగ్గట్లు సర్వర్ సరిగా పనిచేయక వారి ఓపికకు పరీక్ష పెడుతోంది.

**సర్వర్ సమస్యతో సమయం వృథా**

సర్వజన ఆసుపత్రిలో ఓపీ కేవలం 12గంటల వరకు మాత్రమే అందుబాటులో ఉంటుంది. 12 గంటలు దాటితే ఓపీ కౌంటర్లు మూసేస్తుంటారు. సర్వర్ సమస్యతో ఒక్కసారి గంటల తరబడి వేచి ఉన్నా ఓపీ దొరక్క రోగులు ఇబ్బంది పడుతున్నారు. సర్వర్ సరిగా పనిచేయడం లేదని కొంతమంది పేద చదువురాని రోగులకు అర్థంకాని పరిస్థితిలో అయోమయానికి గురవుతున్నారు. వైద్యానికి నిరీక్షణ అయితే ఓకే గాని ఓపీ కోసం నిరీక్షించడం ఏంటని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దూరప్రాంతాల నుంచి వచ్చే వారు త్వరగా వైద్య సేవలు పొంది ఇంటికి చేరాలని చూస్తుంటారు. అయితే తరచూ సర్వర్ మొరాయింపుతో సమయం అంతా ఓపీ వద్దే వృథా అవుతోందని వాపోతున్నారు.

**వేధిస్తున్న ఓటీపీ సమస్య**

ఓపీ చీటీ పొందడానికి సర్వర్ సమస్యతో పాటు ఓపీ ఎంట్రీ చేయడానికి రోగి వివరాలు పొందుపర్చడానికి మొబైల్ ఓటీపీతో మరో సమస్య. చాలా మంది గ్రామీణ పేద రోగులకు స్మార్ట్ ఫోన్‌లు ఉండవు. పైపెచ్చు గ్రామీణ మహిళల్లో మొబైల్ లేని వారు ఉంటారు. సర్వజన ఆసుపత్రికి వైద్యం కోసం వచ్చే రోగులకు కచ్చితంగా వారి ఆరోగ్య వివరాలను సులభంగా తెలుసుకునే విధంగా ఫోన్‌లో పొందుపరుస్తుంటారు. రిజిస్ట్రేషన్ కోసం ఓటీపీ నమోదు చేయాల్సి ఉంటుంది. ఇవేవీ తెలియక కొందరు ఓపీ కోసం తికమకపడుతున్నారు. వైద్యం కోసం వచ్చే రోగులు ఆదిలోనే ఓపీ కోసం అవస్థలు పడుతున్నారు. ఓపీ అందాక 12 గంటల తర్వాత డాక్టర్లు అందుబాటులో ఉండ కపోవడంతో రోగులు అవస్థలు పడుతున్నారు. ఆసుపత్రి అధికారులు రోగులకు కాస్తో కూస్తో ఉపశమనం కలిగేవిధంగా ఏర్పాట్లు చేసినా పూర్తిస్థాయిలో సహాయ పడలేక పోతున్నారు. రోగులకు ఓపీ కష్టాల నుంచి శాశ్వతగా పరిష్కారం ఎపుడు దొరు కుతుందో అని ఆశగా ఎదురుచూస్తున్నారు.

**రోగులకు ఇబ్బంది లేకుండా చేస్తున్నాం.**



సర్వర్ సమస్యతో ఓపీ ఆలస్యం అవుతున్న మాట వాస్తవమే. సర్వర్ సమస్య ఉంటే మాన్యువల్‌గా ఓపీ ఇవ్వమని చెప్పాము. ఇక మొబైల్ లేని వారికి సిబ్బంది తమ సొంత ఫోన్‌ల ద్వారా రిజిస్ట్రేషన్ చేయిస్తున్నారు. రోగులకు ఇబ్బంది కలుగకుండా ప్రతిరోజు నర్సింగ్ విద్యార్థులతో రోగులకు సహాయం అందిస్తున్నాం. రోగులకు ఇబ్బంది కలుగకుండా మరింత ఏర్పాట్లు చేయడానికి ప్రయత్నిస్తాం.

*-డాక్టర్ శ్రీనివాసులు, సీఎస్‌ఆర్ఎంఓ, సర్వజన ఆసుపత్రి, కడప*





సర్వర్ సమస్యతో ఇబ్బందులు పడుతున్న రోగులు, ఓపి కోసం క్యూలో ఉన్న రోగులు

# తాగునీటి సమస్య లేకుండా చూడండి : మంత్రి

పులివెందుల, ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి): పులివెందుల పరిధిలో ఎక్కడ తాగునీటి సమస్య లేకుండా చూడాలని జిల్లా ఇన్‌చార్జి మంత్రి సవిత పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఆర్అండ్‌బీ అతిథి గృహంలో జాయింట్ కలెక్టర్ అదితిసింగ్ అధ్యక్షతన మధ్యాహ్నం అన్ని శాఖలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శాఖల వారీగా ప్రస్తుతం ఏం పనులు చేస్తున్నారు, ఏం పనులు చేపట్టబోతున్నారు, ఎలాంటి పనులు కావాలి అనే మూడు అంశాలపై రివ్యూ సాగింది. ముఖ్యంగా తాగునీటి సమస్యపైన మంత్రి స్పందిస్తూ తాగునీటి అవస రాల కోసం నూతనంగా బోర్లు ఏర్పాటు చేస్తే వాటికి వెంటనే విద్యుత్ కనెక్షన్ ఇవ్వాలని ట్రాన్స్‌కో అధికారులను ఆదేశించారు. ఇటీవల జరిగిన అరటిపంట నష్టానికి సంబంధించి వివరాలు అడిగి తెలుసు కున్నారు. పంట నష్టపోయిన ఏ రైతుకు అన్యాయం జర గకుండా చర్యలు తీసుకోవాలన్నారు. సోలార్‌పైన ప్రజలకు ఎలాంటి అవగాహన కల్పిస్తున్నారని ట్రాన్స్‌కో అధికారిని ప్రశ్నించగా అందుకు ఆయన సరైన సమాధానం చెప్పకపోవడంతో మండిపడ్డారు. ప్రతి ఇంటిపైన సోలార్ వ్యవస్థ ఏర్పాటు కావాలని, ఇదే ముఖ్యమంత్రి లక్ష్య మన్నారు. పులి వెందులలో చాలా చోట్ల రోడ్లు దెబ్బతిన్నాయని, రోడ్లు ఏర్పాటు చేయా లని ప్రజలు అడుగుతున్నారని తెలుపగా.. పులివెందుల మున్సిపల్ కమిషనర్ రాముడు మాట్లాడుతూ మున్సిపాలిటీలో నిధుల లభ్యత తక్కువగా ఉందని, నిధులు ఉన్న మేరకు రోడ్లు ఏర్పాటు చేస్తున్నామ న్నారు. ఈసందర్భంగా పులివెందుల నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి బీటెక్ రవి పులివెందుల ప్రాంత రైతులకు వీలైనంత ఎక్కువ శాతం డ్రిప్పు పరికరాలు అందేలా చూడాలని మంత్రిని కోరారు. పులి వెందుల మున్సిపల్ కమిషనర్ రాముడు, ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ విజయభాస్కర్, జిల్లా ఉద్యానశాఖ అధికారి సుభాషిణి, వ్యవసాయశాఖ జేడీ నాగేశ్వ ర్‌రావు, ఆర్డీఓ చెన్నయ్య, టీడీపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులరెడ్డి, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

**గురుకుల పాఠశాలలో తనిఖీ**

వచ్చే విద్యా సంవత్సరం నుంచే తొండూరు మహాత్మాగాంధీ పూలే ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల బాలికల సంక్షేమ గురుకుల పాఠ శాల, జూనియర్ కళాశాలల్లో తరగతులు ప్రారంభిస్తామని జిల్లా ఇన్ చార్జి మంత్రి సవిత పేర్కొన్నారు. మంగళవారం మంత్రి తొండూరు సమీపంలో నిర్మాణ పనులు ఆగిపోయిన గురుకుల పాఠశాలను కలెక్టర్ చెరు కూరి శ్రీధర్‌తో కలిసి మంత్రి తనిఖీ చేశారు. తరగతి గదులను, హాస్టల్ గదులను, కిచెన్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి విలేకరులతో మాట్లాడుతూ 2018లో అప్పటి ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడు ఈ పాఠశాలను మంజూరు చేశారన్నారు. నా బడుగులు, నా బలహీనవర్గాలు అని చెప్పుకొంటూ ఐదేళ్ల కాలం గడి పిన ముఖ్య మంత్రి జగన్ ఈ పాఠశాలను పూర్తి చేయడంలో నిర్లక్ష్యం చూపారన్నారు. ఈ భవన నిర్మాణాకి రూ.10కోట్ల నిధులు సమకూర్చి వచ్చే విద్యాసంవత్సరం నుంచి తరగతులు ప్రారంభిస్తామన్నారు. అనం తరం తొండూరు ఐటీఐ కళాశాలను పరిశీలించారు. ఎమ్మెల్సీ రాంగో పాల్‌రెడ్డి, నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి బీటెక్ రవి, శివమోహన్‌రెడ్డి, టీడీపీ నేతలు పాల్గొన్నారు.



పులివెందులలో అధికారులతో సమీక్షిస్తున్న మంత్రి సవిత

# ఆర్టీపీపీలో ఆక్టోపస్ మాక్ డ్రిల్



ఎర్రగుంట్ల, ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి): ఆర్టీపీపీలోని ప్రధాన ప్లాంట్‌లో రాష్ట్ర ఆక్టోపస్ టీం మంగళవారం మాక్ డ్రిల్ నిర్వహించారు. ఉగ్రవాదులు, ఇతర ప్రమాదకర వ్యక్తుల నుంచి ఆపదలొచ్చిన సమయంలో ఆక్టోపస్ అటాకింగ్ ఎలా ఉంటుందో డెమో టెస్ట్ చేసి చూపించారు. ఆక్టోపస్ అడిషనల్ ఎస్పీ రాజారెడ్డి ఆధ్వర్యంలో 42మందితో కూడిన ఆక్టోపస్ టీం మాక్ డ్రిల్ చేశారు. ఉగ్రవాదులు ప్లాంట్లలో చొరబడినప్పుడు ఆక్టోపస్ వేగంగా ఎలా స్పందిస్తుందో చేసి చూపించారు. అధు నాతన ఆయుధాలు, ట్రైనీ డాక్స్, సేఫ్టీ పరికరాలతో వారు ప్లాంటులో డెమో ఇచ్చారు. మంగళ వారం ఉదయం కొండాపురం సీఐ రఫీ, స్థానిక రెవెన్యూ అధికారులు, వైద్యాధికారులు, ఇతర అధికారులతో కలిసి ప్రత్యేక సమావేశం నిర్వహించారు.

# డీఈఓ వెబ్‌సైట్‌లో స్కూల్ అసిస్టెంట్‌ల సీనియారిటీ జాబితా

కడప ఎడ్యుకేషన్, ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి): జోన్-4 పరిధి లోని అనంతపురం, చిత్తూరు, కడప, కర్నూలు పూర్వపు జిల్లాలోని స్కూల్ అసిస్టెంట్ (గవర్నమెంట్) నుంచి గ్రేడ్-2 ప్రధానోపాధ్యాయ పోస్టు పదోన్నతులకు సంబం ధించి సీనియారిటీ జాబితా ఆర్జేడీ వెబ్‌సైట్‌లో ఉన్నట్లు ఆర్జేడీ కె.శామ్యూల్ ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యం తరాలు ఉంటే ఈనెల 11వ తేదీ లోపు ఆధారాలతో సం బంధిత డీఈఓ కార్యాలయంలో సమర్పించాలని తెలిపారు.

# బండలాగుడు పోటీలు



బండలాగుడు పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

ప్రొద్దుటూరు రూరల్, ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి): గోపవరం పంచాయతీ పరిధిలోని ద్వారకానగర్‌లో మంగళవారం కో దండరామస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించిన ఎ ద్దుల బండలాగుడు పోటీలను ఎమ్మెల్యే నంద్యాల వరద రాజులరెడ్డి ప్రారంభించారు. వివిధ ప్రాంతాల నుంచి వ చ్చిన సుమారు 9 కాడెలు ఈ పోటీల్లో పాల్గొని తమ స త్తాను చాటుకున్నాయి. కొత్తపల్లె పంచాయతీ సర్పంచ్ కొ నిరెడ్డి శివచంద్రారెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి నం ద్యాల కొండారెడ్డి, మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి, టీ డీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, మాజీ ఎమ్మెల్సీ బచ్చ ల పుల్లయ్య, బచ్చల వీరప్రతాప్, ద్వార్శల గురివిరెడ్డి పాల్గొన్నారు.

# గ్రంథాలయ సెస్‌ను గ్రంథాలయాలకే ఉపయోగించాలి



మాట్లాడుతున్న వల్లూరు శివప్రసాద్

కడప ఎడ్యుకేషన్, ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి): గ్రంథాలయాల అభివృద్ధికి గ్రంథాలయ సెస్‌ను ఉపయోగించి.. వాటి ప్రగతికి ప్రభు త్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆంధ్రప్ర దేశ్ రాష్ట్ర పునర్వికాస ఉద్యమ వేదిక కన్వీ నర్ వల్లూరు శివప్రసాద్ కోరారు. మంగళ వారం కడప నగరం సీపీ బ్రౌన్ గ్రంథాల యంలో అభ్యుదయ రచయితల సంఘం, ఇంటాక్ కడప చాప్టర్ సంయుక్త ఆధ్వ ర్యంలో గ్రంథాలయోద్యమ పునర్వికాస ఉద్యమ వేదిక సభ నిర్వహిం చారు. ముఖ్య అతిథిగా హాజరైన వల్లూరు శివప్రసాద్ మాట్లాడుతూ 1960లో ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ లైబ్ర రీ యాక్ట్ ప్రకారం ప్రజలు కట్టే పన్నుల్లో 8శాతం గ్రంథాలయ సెస్ ఉందని, ఆ నిధులను గ్రంథాలయాల ప్రగ తికి ఉపయోగించాలని కోరారు. పదేళ్ల కాలం లో రూ.350 కోట్లకు పైగా గ్రంథాలయాల సెస్సు ప్రభుత్వం వసూలు చేసిందని, అందు లో కేవలం రూ.20కోట్లకు మించి ఖర్చు చేయలేదని విశ్లేషించారు. సిబ్బంది కొరత, భవనల లేమి, కొత్తపుస్తకాలు కొనుగోలు చేయలేకపోవడం వంటి సమస్యలతో సతమ తమవుతున్నాయని తెలిపారు. ప్రతి జిల్లా లోను గ్రంథాలయ పునర్వి కాసుద్యమ వేదిక సభలు నిర్వహిం చిన అనంతరం 27వ తేదీన రాష్ట్రస్థాయి సదస్సును రచయితలు, గ్రంథాలయ అభిమానులు, సాహితీవేత్తలతో నిర్వహించను న్నామని తెలిపారు. కడప జిల్లా అధ్యక్షుడు ఆచార్య ఎన్.ఈశ్వర్‌రెడ్డి, ఇంటాక్ జాతీయ పాలక మండలి సభ్యులు లయన్ కె.చిన్నపరెడ్డి, ఆంధ్రప్రదేశ్ గ్రంథా లయ సంఘం కడప జిల్లాశాఖ అధ్యక్షుడు జాన మద్ది విజయభాస్కర్, సీపీ బ్రౌన్ గ్రంథాలయ సంచా లకులు ఆచార్య జి.పా ర్వతి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి




మైదుకూరు రూరల్, ఏప్రిల్ 8 (ఆంధ్ర జ్యోతి): బ్రహ్మంగారిమఠం మండలం కొత్త బసవాపురం గ్రామానికి చెందిన కె.శ్రీకాంత్(22) మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. శ్రీకాంత్ స్కూటీపై బ్రహ్మంగారిమఠం నుంచి మైదుకూరు వైపునకు వస్తుండగా, మైదుకూరు మండలం వనిపెంట సమీ పంలో మైదుకూరు నుంచి పోరుమామిళ్ల వైపు అతివేగంగా వెళుతున్న కారు ఢీకొంది. ఈ ప్రమాదంలో తీవ్రగా యా లైన శ్రీకాంత్‌ను కర్నూలు ఆసుపత్రికి తరలిస్తుండగా నంద్యాల వద్ద మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పసుపు యార్డులో వసతులు కల్పించాలి

● మర్చంట్ అసోసియేషన్ డిమాండ్

కడప రూరల్, ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి): కడ ప పసుపు మార్కెట్ యార్డులో రైతులు తీసుకువచ్చే పంట ఉత్పత్తులకు సౌకర్యాలకు కల్పించాలని కడప మర్చంట్ అసోసియేషన్ అధ్యక్ష, ఉపాధ్యక్షులు రామక్రిష్ణారెడ్డి, జవ హర్‌లాల్ చౌదరిలు డిమాండ్ చేశారు. మంగళవారం మార్కెట్‌యార్డులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పసుపు మార్కెట్ యార్డులో ఇటీవల కురిసిన వర్షానికి దాదాపు 1500 నుంచి 2000ల పసుపు బస్తాలు వర్షపు నీటిలో మునిగిపోయాయన్నారు. రైతులు తమ ఉత్పత్తులను ఉంచుకోవానికి తగిన షెడ్లు లేకపోవడంతో ఇలా జరిగిందన్నారు. ప్రస్తుతం పసుపు విక్రయాలు ముమ్మరంగా సాగుతున్నాయన్నారు. కానీ రైతులు తీసు కువచ్చే పంట ఉత్పత్తులకు యార్డులో తగిన మౌలిక వసతులు లేకపోవడంతో అటు రై తులు, ఇటు వ్యాపారులు తీవ్రంగా నష్టపో తున్నారన్నారు. ముఖ్యంగా మార్కెట్ యా ర్డులో సక్రమంగా రోడ్లు, డ్రైనేజీ కాలువలు లేకపోవడంతో వర్షపు నీరంతా యార్డులోనే రోజుల తరబడి నిలుస్తోందన్నారు. ఇక రైతు లకు విశ్రాంతి భవనాలు, మంచినీటి సదుపా యం, మరుగుదొడ్ల సదుపాయాలు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. పసుపు మార్కెట్‌యార్డులో 35 వరకు గిడ్డంగులు ఉన్నాయని.. ఒక్కో గిడ్డంగి నుంచి కార్పొరేష న్ శాఖకు పన్నుల రూపంలో ఏడాదికి రూ.40వేలు చెల్లిస్తున్నామని.. అయితే ఇక్కడ సౌకర్యాలు కల్పించడంలో అధికారులు శ్రద్ధ చూపడం లేదన్నారు. ఇప్పటికైనా స్పం దించి పసుపు యార్డులో రైతులకు అవసర మైన మౌలిక వసతులను కల్పించాలని కోరారు. కడప మర్చంట్ అసోసియేషన్ సెక్ర టరీ జీవీ రాఘవులు, జాయింట్ సెక్రటరీ నరసింహులు, కోశాధికారి గుర్రంకొండ మహేష్, సభ్యులు పాల్గొన్నారు.

# ఏపీజీబీ తరలింపు మానుకోవాలి




ఆర్పీపీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద చేస్తున్న నిరసన

కడపసెవెన్ రోడ్స్, మార్చి 8 (ఆంధ్ర జ్యోతి): బ్యాంకుల విలీనం చేస్తూ ఆర్బీఐ ఇచ్చిన నోటిఫికేషన్ నిరసిస్తూ రాయ లసీమ కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం కడప కలెక్టరేట్ వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి రవిశంకరెడ్డి మాట్లాడుతూ దేశంలోని అతిపెద్ద రూరల్ బ్యాంక్ అయిన ఏపీజీబీ ప్రధాన కార్యాలయం కడప నుంచి అమరావతికి తరలించాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయ రాయలసీమకు శరాఘాతం అని మండిపడ్డారు. ముఖ్యమంత్రి మైదుకూరుసభలో ఏపీజీబీబీ తరలింపు ఉండదు అని స్పష్టమైన హామీ ఇచ్చి ఇంత అన్యాయం చేయడం ఘోరమని దుయ్య బట్టారు. ఇది రాయలసీమకు తీరని అన్యాయ మన్నారు. రాష్ట్రంలోని నాలుగు బ్యాంకులు విలీనం చేస్తూ ఒకే బ్యాంకుగా నిర్ణయించిన కేంద్ర ప్రభుత్వం ప్రధాన కార్యాలయాన్ని కడపలో ఉండడానికి కావా ల్సిన నిబంధనలు ఉన్నా కడప నుంచి ఏపీజీబీ ప్రధాన కార్యాలయం అమరావతికి తరలించాలన్న నిర్ణయం సరికాదన్నారు. ఆర్పీపీ నగర కారదర్శి మక్బూల్ బాష, తస్లీమ్ తదితరులు పాల్గొన్నారు. కాగా, రాయలసీమ ప్రయోజనాలను బలిపెట్టి 2025 మే 1 నుంచి రాష్ట్రస్థాయి గ్రామీణ బ్యాంకును ఏర్పా టు చేస్తూ.. దాని ప్రధాన కార్యాలయాన్ని అమ రావతిలో ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం ఏప్రిల్ 7న గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయడం దుర్మార్గమని రాయలసీమ ఆకాంక్షల పౌర వేదిక కోఆర్డినేటర్ అలవలపాటి రఘునాథరెడ్డి ఒక ప్రకటనలో ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ప్రతి గ్రామం పరిశుభ్రంగా ఉండాలి

● స్వచ్ఛభారత్ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టరు ఊర్మిలాదేవి



నాడెప్ తొట్లను పరిశీలిస్తున్న స్వచ్ఛభారత్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టరు

వల్లూరు, ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి): ప్రతి గ్రామం పరిశుభ్రంగా ఉంటే.. అంటు వ్యాధులు రాకుండా ప్రజలందరూ ఆరోగ్యంగా ఉంటారని స్వచ్ఛభారత్ కార్పొ రేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టరు ఊర్మిలాదేవి అన్నారు. మంగళవారం వల్లూరు గ్రామ పంచాయతీలో ఆమె క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలించారు. ముందుగా గ్రామమంతా కలియ దిరిగారు. అనంతరం స్థానిక మండల పరిసత్ పాఠశాల, అంగన్వాడీ కేంద్రాలతో పాటు అక్కడున్న టాయిలెట్లను పరిశీలించి.. విద్యా శాఖ అధికారులు, ఉపాధ్యాయులు, అంగన్వాడీలతో మాట్లాడారు. ప్రతి రోజూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అనంతరం ఎస్‌డ బ్ల్యూపీసీ కేంద్రాన్ని పరిశీలించి.. మాట్లాడుతూ ఇళ్లలోని చెత్త నుంచి వేరు చేసిన వ్యర్థపదార్థాలను వానపాముల ద్వారా ఎరువుగా తయారు చేసేం దుకే ఎస్‌డబ్ల్యూపీసీలను ఏర్పాటు చేశారన్నారు. గ్రీన్ అంబాసిడర్లు ప్రతిరోజూ తప్ప కుండా డోర్ టు డోరు వెళ్లి చెత్తను సేకరించాలన్నారు. గ్రామాలల్లో చెత్త ఎక్క డ పడితే అక్కడ వేయకుండా పరిశుభ్రంగా ఉండేలా పనిచేయాలన్నారు. స్వచ్ఛ భారత్ ఎంఎస్ కన్సల్టెంట్ శివనారాయణ, డిస్ట్రిక్ట్ కన్సల్టెంట్ సూర్య ప్రకాశ్‌రెడ్డి, జిల్లా కోఆర్డినేటరు సందీప్, వల్లూరు ఎంపీడీవో రఘురాం, ఎమ్మా ర్వో నాగముని, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు, స్వచ్ఛభారత్ అధికారులు, గ్రీన్ అంబాసిడర్లు పాల్గొన్నారు.

# యాక్సెస్ హెల్త్ కేర్ సేవలు అభినందనీయం





కృత్రిమ కాళ్ల పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న జేసీ అదితిసింగ్

కడప కలెక్టరేట్, ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి): యాక్సెస్ హెల్త్ కేర్ చెన్నై వారి సేవలు అభినందనీయమని జాయింట్ కలెక్టర్ అదితిసింగ్ కొనియాడారు. మంగళవారం కలెక్టరేట్ సభాభవనంలో జిల్లాలోని విభిన్న ప్రతిభావంతుల కోసం ప్రత్యేక నియమించిన కృతిమ కాళ్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా జేసీ మాట్లాడుతూ గత నెల 6,7వ తేదీలలో 219 మంది కాలు కోల్పయిన విభిన్న ప్రతిభావంతులకు కాలు కొలతలు తీసుకున్నారన్నా రు. వారందరికీ యాక్సెస్ హెల్త్ కేర్, ఫ్రీడమ్ ట్రస్ట్ చెన్నై స్పాన్సర్స్ తోడ్పా టుతో ఆధునిక కృతిమ కాలు ఒక్కొక్కటి రూ.51వేలతో మొత్తం 67 మందికి కృతిమ కాళ్లు అమర్చడం అభినందనీయమన్నారు. ట్రస్ట్ ఫౌండర్ సుందర్ మాట్లాడుతూ ఫ్రీడమ్ ట్రస్ట్ ఇలాంటిసేవా కార్యక్రమాల్లో భాగంగా ఉండటం గర్వంగా ఉందన్నారు. యాక్సెస్ హెల్త్ కేర్ ప్రతినిధి ఇలవేందన్ మాట్లా డుతూ వైఎస్సార్ కడప జిల్లాలో విభిన్న ప్రతిభావంతుల కోసం తన వంతు సహాయ సహకారాలు అందించడం సంతోషంగా ఉందన్నారు. ట్రస్ట్ మెంబరు సతీష్‌రెడ్డి, విభిన్న ప్రతిభావంతుల శాఖ సహాయ సంచాలకులు ఆర్వీ క్రిష్ణ కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

# కృషి పట్టుదలతో విజయం సొంతం

కడప ఎడ్యుకేషన్,ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి): ప్రణాళికబద్ధమైన కృషి, పట్టుదల, విజయతీరాలను చేర్చుతాయని కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య ఎస్.రఘునాథరెడ్డి అన్నారు. మంగళవారం యోగివేమన యూనివర్సిటీలో ఉద్యోగ ఉపాధి అవ కాశాలపై "యూనివర్సిటీలో ప్లేస్‌మెంట్ సెల్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్యార్థులు అవకాశాలను ఉపయోగించుకోవాలని కోరారు. హైదరాబాద్ కెరీర్‌కన్సల్టెంట్‌సంస్థ సీఈఓ రోహిత్‌రావు మాట్లాడుతూ సరైన ప్రణాళిక, క్రమశిక్షణ ఉద్యోగ అవకాశాలపై విద్యార్థులకు మెళకువలను ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం ప్లేస్‌మెంట్ సెల్ డైరెక్టర్ ఆచార్య జి.విజయభారతి, సభ్యులు డాక్టర్ గణేష్ నాయక్ మాట్లాడారు. కార్యక్రమంలో హైదరాబాద్ కెరీర్ కన్సల్టెంట్ సంస్థ పత్తిని, హృత్విక్, మణికంఠ, ప్రియ, మేఘన, సాకేత్, అభినయ, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.









# సమస్యల వలయంలో గౌస్‌నగర్

**●తాగునీటికి తంటాలుపడుతున్న స్థానికులు ●మట్టిరోడ్లతోనే మసులుకుంటున్న స్థానికులు**

**●పారిశుధ్యం పట్టించుకునే వారులేక ప్రజలు అనారోగ్యాల పాలు**

కడప సెవెన్ రోడ్స్, ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి): కడప కార్పొరేషన్ పరిధిలో గల పేదల కాలనీలలో ఒకటి గౌస్‌నగర్. కడపమార్కెట్ యార్డుకు ఎదురుగా ఉండే ప్రాంతం. ఈ ప్రాంతంలో సుమారు 7500 మంది వరకు జనాభా ఉంటున్నట్లు అంచనా. ఇందులో అధిక శాతం పేద, మధ్యతరగతి వారే. చాలా వరకు దినసరి కూలీ,చిన్నచిన్న అంగళ్లలో పనిచేసే వారు. కార్మికులే అధికంగా నివసిస్తారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు కష్టపడి వచ్చి ప్రశాంతంగా నిద్రపోవడానికి కూడా గౌస్‌నగర్ వాసులకు అదృష్టం లేదని చెప్పొచ్చు. అర్ధరాత్రి నీటి కష్టాలు,దోమలదండయాత్ర, దుర్గంధాన్ని వెదజల్లే మురుగుకాల్వలు, ఇరుకుగా ఉండే మట్టి రోడ్ల వల్ల వాహనాల రోదనలతో కంటి నిండా నిద్ర కూడా పోలేని పరిస్థితి. పొరపాటున రోజంతా శ్రమించిన శరీరాలతో అలసి నిద్రపోయారంటే రెండు రోజులు నీటి కోసం ఎదురుచూడాల్సిందే. పారిశుధ్యం పరిస్థితిపై అధికారుల తనిఖీలు అసలు లేదనే చెప్పొచ్చు. నగర శివారు ప్రాంతం, నిరుపేదల కాలనీ కావడం, కేవలం ఓట్ల సమయంలో మాత్రమే అవసరం ఉండడంతో ప్రజా ప్రతినిధులు సైతం పట్టించుకోనటట్లు తెలుస్తోంది.




ఖాళీ బిందెలతో నిరసన తెలుపుతున్న స్థానికులు, కంపుతో,చెత్తతో నిండిన మురుగు

**నీటి కష్టాలు..:** గౌస్‌నగర్‌లో కొద్దిరోజులుగా నీటి కష్టాలు తీవ్రం అయ్యాయి. కార్పొరేషన్ కమిషనర్, ఎమ్మెల్యేకి వినతులు కూడా సమర్పించారు. రెండు రోజులకు ఒకసారి కేవలం రెండు గంటలు మాత్రమే అది కూడా అర్ధరాత్రి వదులుతుండడంతో స్థానికులు అవస్థలు పడుతున్నారు. గౌస్‌నగర్‌లో చేతిపంపు బోర్లు నాలుగుఉన్నాయి. వాటిని తిరిగి వినియోగంలోకి తెచ్చినా స్థానికులకు కాస్తోకూస్తో నీటి సమస్యను నివారించవచ్చు.

**రోగాలకు నిలయం..:** గౌస్‌నగర్ రోగాలకు నిలయంగా ఉంది. పారిశుధ్యం పడకేసిందా అన్నట్లు ఈ ప్రాంతం మినీ డంప్‌యార్డును తలపిస్తోంది. దోమలకు అడ్డాగా మారింది.దోమల పునరుత్పత్తి కేంద్రమా అన్నట్లు అనిపిస్తోంది. ఎక్కడ వేసిన చెత్త అక్కడే ఉండడం, మురుగు కాల్వలను శుభ్రం చేయడం సరిగా లేక స్థానికులు రోగాల బారిన పడుతున్నారు. దోమల నివారణకు ఫాగింగ్ చేయడం లేదని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికీ గౌస్ నగర్‌లో అనేక చోట్ల సిమెంటు రోడ్లు లేక వర్షాకాలం వస్తే బురదతో ఇబ్బందులుపడుతూనే ఉన్నారు.

## మతిస్థిమితం లేని మహిళ అప్పగింత

కడప క్రైం, ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి) : మతిస్థిమితం లేకపోవడంతో ఇంటి నుంచి బయటకు వచ్చి ఇంటికి ఎలా వెళ్లాలో తెలియని పరిస్థితుల్లో ఉన్న మహిళను గుర్తించి తిరిగి వారి కుటుంబం చెంతకు చేర్చి శభాష్ పోలీస్ అని ప్రజల మన్ననలు పొందారు బ్లూకోల్ట్ పోలీసులు. రామాంజనేయపురానికి చెందిన మహిళ సత్రమ్మ రెండురోజుల నుంచి చిన్నచౌకు పరిసర ప్రాంతాల్లో తిరుగుతుండేది. ఈ నేపథ్యంలో బ్లూకోల్ట్ విధుల్లో ఉన్న కానిస్టేబులు బి.రాజారమేశ్‌నాయక్, హోంగార్డు సురేశ్ మంగళవారం మహిళను గుర్తించి సీఐ ఓబులేసు సూచనల మేరకు ఆమె కుటుంబీకుల ఆచూకీ కోసం బ్లూకోల్ట్ సిబ్బంది ప్రయత్నించారు. వాట్సప్ ద్వారా మహిళ ఫొటోను విస్తృతంగా ప్రచారం చేశారు. ఎట్టకేలకు రామాంజనేయపురానికి చెందిన మహిళగా గుర్తించి భర్త పరశురామ్‌కు అప్పగించారు.

## 'నిర్లక్ష్యపు అధికారులపై చర్యలు తీసుకోవాలి'

కడప మారుతీనగర్, ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ కేంద్ర కార్యాలయ ఆదేశాలను నిర్లక్ష్యం చేస్తున్న ఆర్టీసీ కడప రీజియన్ పరిధిలోని అన్ని డిపో మేనేజర్లపై సంబంధిత ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ నేషనల్ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శివారెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక ఎన్‌ఎంయూ భవన్‌లో ఏర్పాటుచేసిన రీజనల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రధానంగా జిల్లాలోని మైదుకూరు, జమ్మలమడుగు, డిపో మేనేజర్లు సంస్థ నిబంధనలకు విరుద్ధంగా పనిచేయడం విచారం వ్యక్తం చేశారు. కడప డిపోలో ఆన్ కాల్ డ్రైవర్లను అల్ట్రా డీలక్స్ సర్వీసులకు ఒన్‌మ్యాన్ సర్వీస్‌గా డ్యూటీలకు పంపుతూ ప్రయాణికుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని ఆరోపించారు. సంస్థకు చెందిన ఆస్తులను దొంగతనం జరిగినా పోలీసులకు ఫిర్యాదులేదు, చేసినవారిపై చర్యలూ లేవన్నారు. సమావేశంలో ఎన్‌ఎంయూ కడప, ప్రొద్దుటూరు, జమ్మలమడుగు, పులివెందుల, మైదుకూరు, బద్వేల్ డిపోల అధ్యక్ష, కార్యదర్శులు, గ్యారేజీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## ఆటోడ్రైవర్లు నిబంధనలను పాటించాలి



అవగాహన కల్పిస్తున్న ఎస్‌ఐ విద్యాసాగర్

కమలాపురం రూరల్, ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి) : ఆటో డ్రైవర్లు రోడ్డు నిబంధనలు పాటించాలని కమలాపురం ఎస్‌ఐ విద్యాసాగర్ సూచించారు. మంగళవారం స్థానిక పోలీసుస్టేషన్ ఆవరణంలో ఎస్‌ఐ విద్యాసాగర్ ఆటో డ్రైవర్లకు కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటో నడిపే ప్రతి ఒక్కరూ విధిగా డ్రైవింగ్ లైసెన్సు, ప్రమాద బీమా కలిగి ఉండాలన్నారు. రోడ్డుపై ఎక్కడ పడితే అక్కడ ఆటోలు ఆపి ప్రయాణికులకు ఇబ్బంది కలిగించవద్దన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలన్నారు.

## కోటి మంత్రాల కన్నా రామనామం మిన్న

కడప కల్చరల్, ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి): కోటి మంత్రాల కన్నా రామనామం మిన్న అని జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు ఆచార్య మూల మల్లికార్జునరెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక పాత కడపలో హిందూ ధర్మ సమాజం ప్రార్థన దేవాలయాల సంస్థ వారిచే శ్రీ నాగేంద్ర మహోధర స్వామి ఆశీస్సులతో మామిళ్ళ లోకనాథం రచించిన లోకనాథ రామాయణం, పుస్తకావిష్కరణ చేశారు. ప్రారంభంలో సనాతన ధర్మసారథి బిరుదాంకితులైన పసుపులేటి శంకర్‌ను ఆ సంస్థ ఛైర్మన్‌గా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సంస్థ ఛైర్మన్ సోమ కళానాథరెడ్డి, ఏ.వి.ఎస్. సుబ్బరాజు, చెన్నకేశవరెడ్డి, రఘునాథరెడ్డి, దిలీప్‌కుమార్‌జైన్, విజయానందరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అంధత్వ నిర్మూలన వారోత్సవాలు

కడప సెవెన్ రోడ్స్, ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి): కడపలోని ఫాతిమా మెడికల్ కళాశాలలో అంధత్వనిర్మూలన వారోత్సవాలను మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి,కళాశాల కరస్పాండెంట్ జవ్వాద్ అహ్మద్ మాట్లాడారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శైలరేఖ డైరెక్టర్ జయరామిరెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ రామమనోహర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పోషక ఆహారం తీసుకోవాలి

లింగాల, ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి): గర్భిణులు, బాలింతలు సమతుల పోషకాహారం తీసుకోవాలని అంగన్వాడీ సూపర్‌వైజర్ వెంకటలక్ష్మి అన్నారు. దిగువలింగాల అంగన్వాడీ సెంటర్‌లో మంగళవారం గర్భిణులు, బాలింతలకు పోషక ఆహారంపై అవగాహన కార్యక్రమం ఏర్పాటుచేశారు. అంగన్వాడీ టీచర్లు , తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాహుకాల పూజలు



కడప కల్చరల్, ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి) : నగర బిల్టప్ సమీప విజయదుర్గాదేవి ఆలయంలో మంగళవారం ఘనంగా రాహుకాల పూజలు నిర్వహించారు. అమ్మవారి సన్నిధిలో నిమ్మకాయలతో కూడిన రాహుకాల దీపాలను వెలిగించేందుకు పెద్దఎత్తున భక్తులు తరలివచ్చారు. ఈ నెల 12న పౌర్ణమి సందర్భంగా ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక అభిషేకం, చండీహోమం, దీపాలంకరణ సేవ తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ అర్చకులు వెల్లడించారు. భక్తులు అమ్మవారి సేవలో తరించాలని కోరారు.

## లబ్ధిదారులకు రేషన్ సక్రమంగా అందేలా చూడాలి

కమలాపురం రూరల్, ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి) :రేషన్ కార్డుదారులకు ప్రతి నెలా సక్రమంగా రేషన్ సరుకులు అందేలా చూడాలని కడప ఆర్డీవో జాన్ ఎర్విన్ అన్నారు. మంగళవారం స్థానిక మార్కెట్ యార్డులోని గోదాంలో ఉన్న బియ్యం, చక్కెర తదితర సరుకుల స్టాకును తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి కార్డుదారుని ఇంటి వద్దకు ఎండీయూ వాహనాల ద్వారా సరుకులు పంపిణీ అయ్యేలా చూడాల్సిన బాధ్యత రెవెన్యూ అధికారులపై ఉందన్నారు. స్టాకు పాయింట్‌లో ఉన్న సరుకు రికార్డులో ఉన్న సరుకులు వ్యత్యాసం లేకుండా చూసుకోవాలన్నారు.లబ్ధిదారులకు ఇంటి వద్దకే రేషన్ సరఫరా చేయాలన్నారు. ప్రతి లబ్ధిదారునికి అన్నిరకాల సరుకులు అందే విధంగా చూడాల న్నారు. ఈ కార్యక్ర మంలో తహసీల్దారు శివరామిరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## కువైత్‌లో నిర్వహించే మినీ మహానాడుకు తప్పక హాజరుకావాలి



ఎమ్మెల్యేను సత్కరిస్తున్న రహమతుల్లా

కడప మారుతీనగర్, ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి): అత్యంత ప్రతిష్టాత్మకంగా ఎన్‌ఆర్‌ఐ టీడీపీ కువైట్ ఆధ్వర్యంలో మేనెల 23న కువైట్‌లో తలపెట్టిన మినీ మహానాడు కార్యక్రమానికి తప్పక హాజరుకావాలని ఎన్‌ఆర్‌ఐ టీడీపీ కువైట్ కమిటీ ఉపాధ్యక్షులు రహమతుల్లా కోరారు. ఆ మేరకు మంగళవారం ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే ఆర్. మాధవిరెడ్డిని నగర ద్వారకానగర్‌లోని ఆమె నివాసంలో టీడీపీ కువైట్ కమిటీ ఉపాధ్యక్షుడు రహమతుల్లా, తదితరులు కలిసి సత్కరించి ఆహ్వానించి మాట్లాడారు. కార్యక్రమంలో కమిటీ ప్రతినిధులు షేక్ అస్మాగౌర్నెట్, ముస్తాక్‌ఖాన్, అంజాద్‌ఖాన్, నాయకులు యాటగిరి రాంప్రసాద్, మాసాపేట శివ, వెంకటేష్, సురేష్, నరసింహా, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలి



మాట్లాడుతున్న ఈదురుబాషా

కడప క్రైం, ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థులు మంచి పౌరులుగా ఎదిగేలా పోలీసు అధికారులు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా మంగళవారం కడప నగరంలోని శ్రీవిజయదుర్గా కాలేజీ ఆఫ్ నర్సింగ్ విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. క్రమశిక్షణతో అత్యున్నత స్థాయికి ఎదిగేలా భవి ష్యత్తుకు బాటలు వేసుకోవాలని యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఇన్‌స్పెక్టరు ఈదురుబాషా విద్యార్థినులకు సూచించారు. విద్యార్థి దశ నుంచే సమాజం పట్ల బాధ్యతాయుతంగా ఉంటూ మంచి పౌరులుగా ఎదగాలని సూచించారు. అవగాహన కార్యక్రమంలో శక్తి యాప్ వినియోగం వల్ల కలిగే ప్రయోజనాలు, పోక్సో యాక్టు, పిల్లల భద్రత, బాల్యవివాహాలు, ఈవ్‌టీజింగ్, డయల్ 100, రహదారి భద్రత, సోషల్ మీడియా అండ్ సైబర్ నేరాల పట్ల తీసుకురావాలసిన జాగ్రత్తలను తెలిపారు. కార్యక్రమంలో నర్సింగ్ కళాశాల అధ్యాపకులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## ఆశాకార్యకర్తలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

పెండ్లిమర్రి, ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి):ఆశాకార్యకర్తలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతన చట్టాన్నిఅమలు చేయాలని ఏఐటీయూసీ జిల్లానాయకులు చంద్రశేఖర్,అధ్యక్షురాలు కల్పన డిమాండ్ చేశారు. ఆశావర్కర్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## 'సూపరింటెండెంట్ తొలగింపు సరైంది కాదు'

కడప సెవెన్ రోడ్స్, ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి): జమ్మలమడుగు క్యాంబెల్ ఆసుపత్రి సూపరింటెండెంట్‌ను తొలగించడం సరైంది కాదని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్, మెడికల్ యూనియన్ రాష్ట్ర కన్వీనర్ వెంకటసుబ్బయ్య ఒకసంయుక్త ప్రకటనలో తెలిపారు. ముఖ్యంగా జమ్మలమడుగు ప్రాంతంలో పేదలకు తక్కువ ధరలకు వైద్యం అందించడంలో సూపరింటెండెంట్ డాక్టర్ అగస్టిన్ రాజు కీలకపాత్ర పోషిస్తున్నారన్నారు.






## నేటినుంచి అంకాలమ్మ తిరునాళ్లు



వల్లూరు, ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి) :మండల కేంద్రమైన వల్లూరులో అంకాలమ్మతల్లి తిరునాళ్లు 9వతేదీ నుంచి 11వతేదీ శుక్రవారం వరకు వైభవంగా నిర్వహిస్తున్నామని కార్యనిర్వహకులు తెలిపారు. బుధవారం రాత్రి 7గంలటకు ప్రత్యేక కార్యక్రమాలు పూజలు నిర్వహించిన అనంతరం ఉయ్యాలసేవ నిర్వహిస్తామన్నారు. అనంతరం అమ్మవారు, పోతులరాజును గ్రామోత్సవం చేపడతామన్నారు. రాత్రి 8నుంచి అంకాలమ్మ కథను నిర్వహిస్తామన్నారు. గురువారం ఉదయం ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి, కుంకుమబండ్లు, బోనాలు సమర్పిస్తారన్నారు. శుక్రవారం సాయంత్రం 5గంటలకు అమ్మవారి కొర్లబండి తిరుగుతుందన్నారు. కాగా గురువారం ఉదయం నుంచి న్యూకేటగిరి ఎద్దులచే బండ లాగుడు పోటీలు నిర్వహిస్తామన్నారు. ఉదయం 7గంటల్లోపు ఆలయం వద్దకు వచ్చి తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు.

## గ్యాస్ ధరలు వెంటనే తగ్గించాలి

కడప కలెక్టరేట్, ఏప్రిల్ 8(ఆంధ్ర జ్యోతి) : గృహ అవసరాలకు వినియోగించే ఎల్పీజీ సిలిండర్లు,పెట్రోల్ , డీజిల్ ధరలు కేంద్రం పెంచి, సామాన్యులకు ఆర్థిక భారం మోపడం తగదని వెంటనే పెంచిన ధరలను తగ్గించాలని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు విజయజ్యోతి సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఎల్పీజీ గ్యాస్ బండ ధరపై రూ. 50లు పెంచడం, పెట్రోల్, డీజల్‌పై రూ.2లు భారం మోపడం మధ్య తరగతి ప్రజలపై భారం మోపడమేనన్నారు.

## వేసవికాలం నీటితొట్లు ఎంతో మేలు

పెండ్లిమర్రి, ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి): నీటితొట్లు వేసవికాలంలో పశువులకు ఎంతో ప్రయోజకరమని పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ శారదమ్మ తెలిపారు. మండల పరిదిలోని చెర్లోపల్లె పంచాయతిలో ఏర్పాటు చేస్తున్న నీటితొట్లను మంగళవారం జేడీ సర్పంచ్ గంగిరెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జేడీ మాట్లాడుతూ నాణ్యతగా నిర్మించాలని కోరారు.ఈ కార్యక్రమంలో డీడీ రమణయ్యపశువైద్యాధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంపై నేడు అవగాహన సదస్సు

చెన్నూరు, ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని బలసింగాయపల్లెలో ప్రకృతి వ్యవసాయంపై అవగహన సదస్సు ఏర్పాటు చేసినట్లు ఆదర్శ రైతు వైదిక్ వ్యవసాయ నిపుణుడు దండుబోయిన బాలచంద్ర తెలిపారు. ఉదయం 10 గంటలకు నిర్వహించే ఈ అవగాహన సదస్సుకు ముఖ్యఅతిథిగా మధ్యప్రదేశ్ రాష్ట్రం బర్వాలికి చెందిన డాక్టర్ బలరామ్ కిసాన్ హాజరవుతున్నారని ఆయన తెలిపారు. ఈ సదస్సులో రైతులకు అరటి, వరి, పసుపులాంటి పలురకాల పంటలను ప్రకృతి వ్యవసాయంతో ఎలా సాగు చేసుకోవచ్చు. వాటికి వాడే ప్రకృతి మందులు, దిగుబడిలాంటి విషయాలను రైతులకు వివరిస్తారన్నారు.మండలంలోని రైతులంతా హాజరుకావాలని ఆయన తెలిపారు.

## దోమల నివారణకు సహకరించండి

పులివెందుల రూరల్, ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి): పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుంటూ దోమల నివారణకు సహకరించాలని బాకరాపురం యూపీహెచ్‌సీ వైద్యాధికారి శాంతికుమార్ అన్నారు. మంగళవారం పట్టణంలోని జండామాను వీధిలో ప్రజలకు దోమకాటు వల్ల వచ్చే వ్యాధుల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మలేరియా సబ్‌యూనిట్ అధికారి సిద్దయ్య, ఆరోగ్య కార్యకర్త సోమేశ్వరి,ఆశా కార్యకర్తలు మాధవి, సౌందరయ్య, శానిటరీ సెక్రటరీ సోమన్న పాల్గొన్నారు.

## పాలీసెట్ ఉచిత మెటీరియల్ పంపిణీ

సింహాద్రిపురం, ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి): సింహాద్రిపురం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో విద్యార్థులకు మంగళవారం ఉచితంగా పాలీసెట్ మెటీరియల్ ప్రిన్సిపాల్ తాతాజీ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కళాశాలలో నిష్ణాతులైన అధ్యాపకులచే ఫిజిక్స్, మ్యాథమేటిక్స్, కెమిస్ట్రీలో శిక్షణ ఇవ్వడం జరుగుతోందన్నారు.

## మంత్రిని కలిసిన జర్నలిస్టులు

పులివెందుల టౌన్, ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి) : జర్నలిస్టు భూమిరెడ్డి శ్రీనాథ్‌రెడ్డి ఇంటిపై దాడి చేసి మహిళలు, పిల్లలను భయభ్రాంతులకు గురిచేసిన జీవీ రమణ అతని అనుచరులపై చర్యలు తీసుకోవాలని ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో జర్నలిస్టులు జిల్లా ఇన్‌చార్జి మంత్రి సవితకు వినతిపత్రం అందించారు. ట్రిపుల్ ఐటీ వార్తల ప్రచురణ నేపథ్యంలో జీవీ రమణ అతని అనుచరులు సోషల్ మీడియా పోస్టును సాకుగా చూపి దాడికి ప్రయత్నం చేశారన్నారు. జర్నలిస్టు శ్రీనాథ్‌రెడ్డిది తప్పు అయితే పోలీసులకు ఫిర్యాదు చేయాలని ఇలా ఇంటి పైకి రావడం ఏంటని జర్నలిస్టులు మంత్రి దృష్టికి తెచ్చారు. కార్యక్రమంలోప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఎలక్ట్రానిక్ పరికరాలపై అవగాహన



విద్యార్థులకు ఎలక్ట్రానిక్ పరికరాల పై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

ముద్దనూరు ఏప్రిల్8(ఆంధ్రజ్యోతి):స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సమగ్ర శిక్ష అభియాన్ వృత్తి విద్యా కోర్సుల ద్వారా నైపుణ్యంపై శిక్షణలో భాగంగా ఎలక్ట్రానిక్ పరికరాలపై అవగాహన కల్పించారు. మంగళవారం శిక్షకురాలు లావణ్య ఆధ్వర్యంలో విద్యార్థులకు ఎలక్ట్రానిక్ పరికరాల పై శిక్షణ ఇచ్చారు. 12 రోజులపాటు టీవీలోని పవర్ సప్లయి సెక్షన్ ఏవిధంగా పనిచేస్తుంది.మదర్ బోర్డు గురించి 10వ తరగతి విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు ఎస్ఎస్ఏ నుంచి సర్టిఫికెట్ అందిస్తుందన్నారు.

## ఆధార్ కేంద్రం పునరుద్ధరణ

ముద్దనూరు ఏప్రిల్8(ఆంధ్రజ్యోతి):ముద్దనూరు గ్రామ పంచాయతీ కార్యాలయంలోని సచివాలయం-2లోని ఆధార్ నమోదు కేంద్రాన్ని మంగళవారం నుంచి పునరుద్ధరణ చేసినట్లు ఎంపీడీవో ముకుందారెడ్డి తెలిపారు. కొన్ని కారణాలతో వారం రోజులుగా ఆధార్ నమోదుకు అంతరాయం ఏర్పడిందన్నారు. ప్రజలు ఆధార్ నమోదు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## బియ్యం ప్యాకెట్లు వితరణ

జమ్మలమడుగు, ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ఎస్సీ కాలనీలో గ్రామ దేవత (పెద్దమ్మ అమ్మవారు) బోనాలను పురష్కరించుకుని స్థానిక బీజేపీ మహిళా నాయకురాలు పెరుగు అరుణకుమారి అన్నదానం కోసం మూడు బియ్యం ప్యాకెట్లు వితరణ చేశారు. ఆమె మాట్లాడుతూ ఆధ్యాత్మిక మార్గంలో ఉన్నవారికి అన్నదానం చేయడం పవిత్రమైనదన్నారు.

## ఎన్‌సీడీ సీడీ సర్వే వేగవంతం చేయాలి

ముద్దనూరు ఏప్రిల్8(ఆంధ్రజ్యోతి)ఎన్‌సీడీ సీడీ సర్వే వేగవంతం చేయాలని జిల్లా మలేరియా అధికారి మనోరమా వైద్య సిబ్బందికి సూచించారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం ఆమె ఆకస్మిక తనిఖీ చేశారు.అందులో భాగంగా ఆమె పలు రికార్డులను పరిశీలించారు. ముద్దనూరు-1,2,శెట్టివారిపల్లె, కొర్రపాడులో ఎన్‌సీడీ సీడీ సర్వేలో వెనుకంజలో ఉందన్నారు.విలేజ్ హెల్త్ సెంటర్‌ను తనిఖీ చేసి అక్కడి పరిస్థితులపై ఆరాతీయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీకాంత్, ఆరోగ్యవిస్తరణాధికారి శ్రీనివాసులరెడ్డి, మలేరియా సబ్‌యూనిట్ అధికారి లక్షుమయ్య ,ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## బెల్ట్ షాపు నిర్వహణపై ఎస్‌టీఎఫ్ దాడులు

● 85 మద్యం బాటిళ్లు స్వాధీనం

ఎర్రగుంట్ల, ఏప్రిల్ 8(ఆంధ్రజ్యోతి): ఎర్రగుంట్ల ఎక్సైజ్ సీఐ పరిధిలోని కమలాపురం పట్టణంలో బెల్టుషాపులు నిర్వహిస్తున్న వారిపై విజయవాడకు చెందిన స్పెషల్ టాస్క్‌ఫోర్స్ టీం ఆధ్వర్యంలో మంగళవారం దాడులు నిర్వహించినట్లు ఎర్రగుంట్ల ఎక్సైజ్ సీఐ గోపినాథ్ తెలిపారు. బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నట్లు విజయవాడ టీంకు ఫిర్యాదు వచ్చిన నేపథ్యంలో ఎస్‌టీఎఫ్ సీఐ శ్రీనివాసమూర్తి ఆధ్వర్యంలోని సిబ్బంది దాడులు నిర్వహించి వారి నుంచి 85 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకుని బెల్ట్‌షాపులు నిర్వహిస్తున్న రాజు, శంకర్‌ను అరెస్టు చేసినట్లు తెలిపారు.

## రేగడిపల్లె వెలుగు సీసీ మృతి

కొండాపురం, ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రేగడిపల్లె గ్రామంలో వెలుగు సీసీగా పనిచేస్తున్న వేణుగోపాల్ రెడ్డి(52) సోమవారం రాత్రి మృతి చెందాడు. ఈయన అనారోగ్యంతో మృతిచెందినట్లు ఆయన బంధువులు తెలిపారు. కాగా ఈయన స్వగ్రామం తాళ్లప్రొద్దుటూరు. మృతునికి భార్యతో పాటు కుమారుడు, కుమార్తె ఉన్నారు.

# ఈ భవనాలు అంతేనా..?

**● అసంపూర్తిగా నాడు -నేడు పాఠశాల భవన నిర్మాణ పనులు ● సరిపడు వసతులు లేక ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు**



పిట్టిగుంట పాఠశాలలో సగంలో ఆగిపోయిన నాడు నేడు పనులు



నర్సాపురంలో అసంపూర్తిగాఉన్న ఉర్దూపాఠశాల భవనం

కాశినాయన, ఏప్రిల్8(ఆంధ్రజ్యోతి):నాడు-నేడు కింద చేపట్టిన పాఠశాలల భవనాలు అసంపూర్తిగా నిలిచిపోయి సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయి. గత వైసీపీ ప్రభుత్వంలో నాడు -నేడు కింద ప్రారంభించిన పాఠశాలల భవన నిర్మాణ పనులు పలుచోట్ల పూర్తికాక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. మండల వ్యాప్తంగా 37 ప్రభుత్వ పాఠశాలలుండగా ఇందులో నాడు-నేడు ఫేజ్1 కింద 17 పాఠశాలలు ఎంపిక చేసి ఒక్కోపాఠశాలకు రూ.15లక్షల నుంచి రూ..20లక్షల వరకు ఖర్చుచేశారు. ఇందులో భాగంగా నర్సాపురం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల (తెలుగు)కు దాదాపు రూ.20 లక్షలు ఖర్చుచేశారు. కానీ ప్రస్తుతం ఇక్కడ కేవలం 20 లోపు మంది విద్యార్థులున్నారు. ఆపక్కనే ఉన్న ఉర్దూ ప్రాథమిక పాఠశాల ప్రాథమికోన్నత పాఠశాల స్థాయికి పెరిగినా అందుకు తగ్గట్టుగా తరగతి గదులు, బోధనా సిబ్బందిని నియమించకపోవడంతో తిరిగి ప్రాథమిక స్థాయికి చేరుకు ని నేడు మూతబడే స్థితికి వచ్చింది. . ఫేజ్ 2 కింద ఈఉర్దూ పాఠశాకు రూ.10 లక్షలు మం జూరు అయినా వాటిని అసంపూర్తిగా ఉన్న కొత్త భవనానికి ఖర్చుచేసిఉంటే విద్యార్థులకు సౌకర్య వంతంగా ఉండేది. అలాగే ఫేజ్ 2 కింద 20 పాఠశాలలు నాడు-నేడు కింద ఎంపికయ్యాయి. ఇందులో పిట్టిగుంట, వరికుంట్ల ఇటుకులపాడు, వరికుంట్ల కేజీబీవీ, ఆకులనారాయణపల్లె, గొంటువారిపల్లె ప్రభుత్వ పాఠశాలలకు అదనపు తరగతి గదులు మంజూరు కాగా మిగిలినవి 9 కాంపౌండ్స్‌కింద ఎంపికయ్యాయి. నిధుల కొరతతో గత రెండు సంవత్సరాలుగా నిర్మాణ పనులు నత్తనడకన సాగుతున్నాయి. ఇంకా కొన్ని పాఠశాలల్లో ప్లాస్టింగ్, ఫ్లోరింగ్ కిటికీలు, తలుపులు తదితర పనులు మిగిలిపోయి ఉన్నా తప్పని పరిస్థితుల్లో అందులోనే తరగతులు నిర్వహించుకుంటున్నారు. పిట్టిగుంట ప్రాథమిక పాఠశాలను ప్రభుత్వం ప్రాథమికోన్నత స్థాయికి పెంచింది కానీ అందుకు తగట్టు వసతులు, సిబ్బందిని నియమించకపోవడంతో వి ద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుత ప్రభుత్వం స్పందించి క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించి అసంపూర్తిగా మిగిలిన భవనాల నిర్మాణాలను త్వరితగతిన పూర్తిచేసి వచ్చే విద్యాసంవత్సరం నాటికైనా విద్యార్థులకు మెరు గైన సౌకర్యాలు కల్పించేలా చర్యలు తీసుకోవా లని పలువురు కోరుచున్నారు. ఈవిషయంపై ఎంఈవో ఓ.నిర్మలను వివరణకోరగా నిధుల కొరతతో నాడు-నేడు పనులు కొంత మిగిలిపోయి ఉన్నాయని ఇటీవల ఈవిషయం జిల్లా అధికారుల దృష్టికి తీసుకుపోయామన్నారు. అయితే ఉన్నంతలో విద్యార్థుల కు ఇబ్బందులు రాకుండా తరగతులు నిర్వహిస్తున్నామని నిధులు మంజూరైన వెంటనే నిగిలిపోయిన పనులు పూర్తిచేయించే విధంగా చర్యలు తీసు కుంటామన్నారు.

## అత్యవసర సేవలు మాత్రమే కొనసాగింపు

జమ్మలమడుగు, ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి): జమ్మలమడుగు క్యాంప్‌బెల్ వైద్యశాలలో రెండవ రోజు మంగళవారం సిబ్బంది నిరసనలు హోరెత్తించడంతో రోగులకు అత్యవసర సేవలు మాత్రమే కొనసాగించారు. అగస్టిన్‌రాజునే కొనసాగించాలని సిబ్బంది డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సిబ్బంది నిరసనలో కూర్చొవడం వలన డాక్టర్లు విధులకు హాజరైనా సేవలు అత్యవసరం మాత్రమే కొనసాగాయి. ఈ సందర్భంగా నిరసన కార్యక్రమంలో సిబ్బంది మాట్లాడుతూ దివంగత క్యాంప్‌బెల్ మెడికల్ సూపరింటెండెంట్ హెలెన్ డేవిడ్‌సన్ తర్వాత ఆమె అల్లుడు డాక్టర్ అగస్టిన్‌రాజు ఆస్పత్రిలో ఎంతో అభివృద్ధి చేశారన్నారు. ఇప్పటికైనా పాత మెడికల్ సూపరింటెండెంట్ అగస్టిన్ రాజునే కొనసాగించాలని అప్పటి వరకు తమ పోరాటం ఇలానే ఉంటుందన్నారు. అర్బన్ సీఐ లింగప్ప నిరసన కార్యక్రమం వద్దకు చేరుకుని కొత్తగా నియమితులైన మెడికల్ సూపరింటెండెంట్ రవీంద్రతో కలిసి నిరసన విరమించుకుని సేవలు కొనసాగించాలని సిబ్బందిని కోరారు.

## ఆర్టీసీ బస్టాండును పరిశీలించిన డీఎం



మాట్లాడుతున్న డీఎం నిరంజన్

పోరుమామిళ్ల, ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి): పోరుమామిళ్ల ఆర్టీసీ బస్టాడును బద్వేలు ఆర్టీసీ డిపో మేనేజర్ నిరంజన్ పరిశీలించారు. మంగళవారం ఆయన పోరుమామిళ్ల ఆర్టీసీ బస్టాండులో జరుగుతున్న మరమ్మత్తు పనులు పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన ప్రయాణికులకు ఆర్టీసీ అందిస్తున్న సేవలపై ఆరా తీశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్థానిక ఆర్టీసీ బస్టాండులో గత నెల రోజులుగా మరమ్మత్తులు చేసి అందరికీ అన్ని సౌకర్యాలు ఉండేలా పనులు జరుగుతున్నాయన్నాయన్నారు. త్వరలో మంచి సేవలు అందించి బస్టాండు ఏర్పాటు చేస్తామన్నారు. . ఆటోలపై ఎక్కకుండా ఆర్టీసీ బస్సుల్లోనే ప్రయాణం చేయాలన్నారు. వ్యాపారానికి మూలబిందువైన పోరుమామిళ్లలో కార్గో సేవలు ఏర్పాటు చేస్తామని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నరు., బస్టాండు ఆవరణంలో ఉన్న చెత్తచెదారాలను తొలగించి బస్టాండు ఆవరణ పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.

## కార్గో నిర్వాహకులపై అసంతృప్తి

ఆర్టీసీ బస్టాండు ఆవరణలో ఉన్న కార్గో నిర్వహిస్తున్న వారిపై డీఎం అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజలకు సేవలు అందుబాటులో ఉండాలని, ఎప్పుడు బడితే అప్పుడే వెళ్లి రావడం తగదని ఎవరో ఒకరు స్థానికంగా ఉండానల్నారు. బద్వేలు పరిసర ప్రాంత ప్రయాణికుల సౌకర్యార్థం బద్వేలు నుంచి బెగుళూరుకు ప్రత్యేక సూపర్‌లగ్జరీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అరుణాచలం వెళ్లేందుకు శనివారం నుంచి బస్సులు నడుపుతున్నామన్నారు. ఈ అవకాశాన్ని బద్వేలు, పోరుమామిళ్ల పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## బాలిక అదృశ్యం

ముద్దనూరు ఏప్రిల్8(ఆంధ్రజ్యోతి):ముద్దనూరు గ్రామ పంచాయతీ పరిధిలోని ఓ బాలిక అదృశ్యంపై కేసు నమోదు చేసినట్లు సీఐ దస్తగిరి తెలిపారు. మంగళవారం ఉదయం ఇంటి నుంచి బయటకు వెళ్లి బాలిక తిరిగి రాలేదన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

## 8 మంది జూదరుల అరెస్టు

దువ్వూరు, ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి): దువ్వూరు మండలం కానగూడూరు గ్రామ పొలాల్లో మంగళవారం పేకాట ఆడుతున్న వారిపై దాడిచేసి ఎనిమిది మందిని అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ దాడిలో 17,210 నగదు స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

## నేడు మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

ప్రొద్దుటూరు , ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి) : ప్రొద్దుటూరు మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం బుధవారం ఉదయం 10.30 గంటలకు మున్సిపల్ సభాభవనం లో జరుగుతుందని చైర్‌పర్సన్ భీముని పల్లె లక్ష్మీదేవి తెలిపారు. కౌన్సిల్ సభ్యులతో పాటు మున్సిపల్ అధికారులు పాల్గొనాలని కోరారు.

## అనుమతుల్లేని గుడిసెలను పరిశీలించిన ఆర్డీవో



గుడిసెలను పరిశీలిస్తున్న ఆర్డీవో చంద్రమోహన్, తహసీల్దారు

గోపవరం, ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి) : గోపవరం మండలంలోని పీపీకుంట గ్రామ సమీపంలో గల ప్రభుత్వ స్థలంలో ఎటువంటి అనుమతులు లేకండా ఏర్పాటు చేసుకున్న గుడిసెలను మంగళవారం బద్వేలు ఆర్డీవో చంద్రమోహన్, గోపవరం తహసీల్దారు త్రిభువన్‌రెడ్డి పరిశీలించారు. కాగా గుడిసెల్లో నివాసం ఉంటున్న వారు తమకు కనీస వసతులు కల్పించమని రెవెన్యూ అధికారులను కోరగా ఇందుకు వారు స్పందిస్తూ గోపవరం తహసీల్దారు కార్యాలయంలో రేషన్‌కార్డు, కుటుంబంలోని ఆధార్ కార్డులన్నింటినీ ఈనెల 9, 10 తేదీల్లో తహసీల్దారుకు అందజేయాలని పేర్కొన్నారు. అధికారులు ఇంటింటి సర్వే నిర్వహించి మీ అర్హతల మేరకు తగు న్యాయం చేస్తామని ఆర్డీవో తెలిపారు. ఎవరైనా ప్రభుత్వ స్థలాల్లో అనధికారిక గుడిసెలు లేదా ఇళ్లను నిర్మిస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## మందుల కోసం వచ్చి మెడలో గొలుసు లాక్కెళ్లారు

ప్రొద్దుటూరు , ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి) : మందులు కావాలని వచ్చి దుకాణంలో ఉన్న యజమాని మెడలోని బంగారు చైను లాక్కెళ్లిన ఘటన ప్రొద్దుటూరులో చోటు చేసుకుంది. త్రీటౌన్ ఎస్ఐ యోగేంద్ర తెలిపిన వివరాలమేరకు ప్రొద్దుటూరు పట్టణం హోమస్‌పేటలో ఓ ఆయుర్వేద మందుల దుకాణంను సుభాషిణి అనే 70 ఏళ్ల వృద్ధురాలు నిర్వహిస్తోంది. ఆమె భర్త వేణు గోపాల్ చనిపోయారు. ఆమెకు కూతురు, కొడుకు ఉన్నారు. కొడుకు కూడా కొంతకాలం క్రితం మరణించాడు. కూతురు హైదరాబాదులో ఉంటుంది. దీంతో సుభాషిని ఒక్కరే ఇక్కడ ఆయుర్వేద మందుల దుకాణం నిర్వహిసున్నారు. మంగళవారం మధ్యాహ్నం 2.30 గంటల ప్రాంతంలో ఇద్దరు భార్య భర్త వచ్చి తన భార్యకు అనారోగ్యంగా ఉందని ఆయుర్వేద మందులు ఇవ్వాలని కోరారు. ఆమె మందులు తీసుకురావడానికి ఇంట్లోకి వెళ్లగానే ఆమె వెనకాలే వెళ్లి మెడలో బంగారు గొలుసు లాక్కెళ్లి అక్కడి నుంచి ఇద్దరు పరారయ్యారు. దీంతో బాధితురాలు సుభాషిణి త్రీటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పోలీసుల అదుపులో 20 మంది యువకులు

ప్రొద్దుటూరు, ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి): ప్రొద్దుటూరు పట్టణం ఒన్‌టౌన్ పరిధిలో యాప్‌లలో బెట్టింగ్ ఆడుతున్న 20 మందికి పైగా యువకులను ఒన్‌టౌన్ పోలీసులు మంగళవారం అదుపులోకి తీసుకున్నారు. వారివద్ద నుంచి సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకోని బెట్టింగ్ యాప్‌లను పరిశీలిస్తున్నారు. క్రికెట్ బెట్టింగ్‌కు సంబంధించి ఏమైనా లావాదేవీలు జరిగాయా అని సెల్‌ఫోన్‌లలో ఉన్న సమాచారాన్ని బట్టి విచారిస్తున్నారు.

## విద్యుత్ సర్‌చార్జీలను విరమించుకోవాలి

జమ్మలమడుగు, ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం సర్‌చార్జీల పేరుతో విద్యుత్తు బిల్లులు బాదుడు వెంటనే విరమించుకోవాలని పలువురు చేనేత కార్మికులు విజ్ఞప్తి చేస్తున్నారు. 110 యూనిట్లు కరెంటు వాడుకుంటే బిల్లు మాత్రం దాదాపు రూ.800పైగా వేయడం దారుణమని వాపోతున్నారు. ఇప్పటికైనా సర్‌చార్జిలను విరమించుకోవాలని చేనేతలు కోరారు.

## పౌష్టికాహార నియమాలపై శ్రద్ధ వహించాలి

ప్రొద్దుటూరు రూరల్, ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి): పౌష్టికాహారంపై శ్రద్ధతోపాటు ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవాటు చేసుకోవాలని ఐసీడీఎస్ ప్రొద్దుటూరు రూరల్ సీడీపీవో అరుణకుమారి పేర్కొన్నారు. మంగళవారం 7వ పౌష్టికాహార పక్షోత్సవాల సందర్భంగా పోషన్ పక్వాడాలో భాగంగా చౌడూరు సెక్టారులోని గోపవరం పంచాయతీలో ఉన్న క్విన్‌మేరీ పాఠశాలలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణులు, బాలింతలు, రెండు సంవత్సరాల వయస్సుగల పిల్లల ఎదుగుదల, పర్యవేక్షణ, వారు తీసుకోవాల్సిన పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. తదనంతరం ర్యాలీ చేపట్టారు.

## ఆరోగ్యానికి పౌష్టికాహారం అవసరం

జమ్మలమడుగు, ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండటానికి జీవనశైలి అలవాట్లను పౌష్టికాహారం తీసుకోవాలని జమ్మలమడుగు ఐసీడీఎస్ ప్రాజెక్టు సూపర్‌వైజర్ లక్ష్మిదేవి సూచించారు. మంగళవారం జమ్మలమడుగు మండలంలోని మోరగుడి గ్రామం అంగన్వాడీ సెంటర్ -3 నందు పోషకాహార పక్వాడా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో సూపర్‌వైజర్ మాట్లాడుతూ గర్భవతులు, బాలింతలు, పిల్లల తల్లిదండ్రులు జీవనశైలిలో మార్పులు తెచ్చుకోవాలని వివరించారు.కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, గర్భవతులు, బాలింతలు, పిల్లలు పాల్గొన్నారు.

## పరిశుభ్రత, పోషణ పై అవగాహన ర్యాలీ

కొండాపురం, ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి): పౌష్టికాహార పక్షోత్సవాల్లో భాగంగా మంగళవారం స్థానిక రామసుబ్బారెడ్డి నగర్‌లో ఐసీడీఎస్ సీడీపీవో ముంతాజ్‌బేగం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం పిల్లల తల్లులతో సమావేశం నిర్వహించి ఇంటి వద్ద పిల్లల పరిశుభ్రత, ఎదుగుదలకు తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ బారతి, అంగనవాడీ వర్కర్లు వసంతలక్ష్మి, రాణి, రామతులసి, జ్యోతి, కుమారి, సులోచన తదితరులు పాల్గొన్నారు.

## అనాథాశ్రమంలో అన్నదానం

ఎర్రగుంట్ల, ఏప్రిల్ 8(ఆంధ్రజ్యోతి): టీడీపీ ఎర్రగుంట్ల మాజీ ఉపధ్యాక్షుడు మంగపట్నం చిన్న కొండయ్య ఆధ్వర్యంలో మంగళవారం ఎర్రగుంట్ల మెయిన్‌బజార్‌లోని అనాథాశ్రమంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కొండన్న మనవడు ప్రేమ స్వరూప్ 4వ జయంతి పురస్కరించుకుని అన్నదానం చేసినట్లు కొండన్న తెలిపారు. ప్రతి సంవత్సరం అన్నదానం చేస్తున్నట్లు కొండన్న తెలిపారు. ఈ కార్యక్రమంలో వరప్రసాద్, రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి కోసం రూ.10 లక్షలతో నీటి సంప్



సిమెంటు కాంక్రీటుతో ఏర్పాటు చేస్తున్న నీటి సంప్

పెద్దముడియం, ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి) : మండల పరిధిలోని పెద్దపసుపుల గ్రామంలో సుమారు రూ.10 లక్షలు వెచ్చించి నీటి సంప్ నిర్మాణ పనులు చేపట్టారు. గ్రామ ప్రజలు నీటి అవసరాలను జమ్మలమడుగు పెన్నానది వద్ద నుంచి ఏర్పాటు చేసిన ధర్మాపురం నీటి పథకం ఒకటి, మైలవరం నుంచి పైపులైను ద్వారా సరఫరా అవుతున్న మరో నీటి పథకం ద్వారా ప్రజల నీటి అవసరా లు తీర్చుతున్నాయి. అయితే తరచూ పైపులైన్ల మరమ్మతులు, మోటర్లు కాలిపోవడం తదితర సమస్యలతో అప్పుడప్పుడూ గ్రామంలో తాగునీటి సమస్య తలెత్తుతోంది. ఈ సమస్య పరిష్కారానికి కూటమి ప్రభుత్వం అధికా రంలోకి వచ్చాక గ్రామంలో నీటి సంప్ ఏర్పాటుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు స్థానిక నేతలు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి, టీడీపీ ఇన్‌ఛార్జ్ భూపేష్‌రెడ్డి చొరవతో రూ.10లక్షలతో గ్రామంలో నీటి సంప్ ఏర్పాటుకు నిధులు మంజూరు కావడంతో అధికారులు నీటి సంప్ పనులు శరవేగంగా చేయిస్తున్నారు. ఈ సంప్ ఏర్పాటు అయి తే నీటి సమస్యకు శాశ్వ త పరిష్కారం దొరుకుతుందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి : భూపేశ్



కొండాపురం మండలం చవ్వనాగయపల్లెలో పర్యటిస్తున్న టీడీపీ ఇన్‌చార్జ్ భూపేశ్‌రెడ్డి

కొండాపురం, ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యల పరిష్కారాని కృషి చేస్తానని జమ్మలమడుగు టీడీపీ ఇన్‌ఛార్జ్ భూపేశ్‌రెడ్డి తెలిపారు. మండలంలోని చవ్వనాగయపల్లె గ్రామంలో మంగళవారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పలు సమస్యలను స్థానికులు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో మండల కూటమి ఇన్‌చార్జ్ శివనారాయణరెడ్డి, టీడీపీ అధ్యక్షుడు నాగేశ్వరరెడ్డి కూటమి నాయకులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం




మాట్లాడుతున్న డీఎల్‌పీవో తిమ్మక్క

మైలవరం, ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి): గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని డివిజనల్ పంచాయతీ అధికారిణి తిమ్మక్క, ఎంపీడీవో రామచంద్రారెడ్డిలు పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని మేజర్ పంచాయతీ అయిన వేపరాలలో పంచాయతీ కార్యదర్శులకు, గ్రీన్ అంబాసిడర్లకు ఘన, వ్యర్థాల నివారణపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎల్‌పీవో మాట్లాడుతూ ప్రతి గ్రామ పంచాయతీల్లో పచ్చదనం, పరిశుభ్రతకు, తాగునీటికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాల్లో వానపాముల గురించి, వర్మీ కంపోస్టు తయారీ గురించి, వర్మీ వలన ఉపయోగాల గురించి ప్రజలకు తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రీదేవి, పంచాయతీ కార్యదర్శి మాదవరెడ్డి పాల్గొన్నారు.

## అరటి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి



సావిశెట్టిపల్లెలో పడిపోయిన అరటితోటలను పరిశీలిస్తున్న ఎమ్మెల్సీ

కాశినాయన ఏప్రిల్8(ఆంధ్రజ్యోతి): ఇటీవల అకాల వర్షం, గాలులకు దెబ్బతిన్న అరటి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఇటుకులపాడు, సావిశెట్టిపల్లె గ్రామాల్లో పర్యటించి అకాల వర్షానికి గాలికి పడిపోయిన అరటి తోటలను ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పంట చేతికొచ్చే సమయంలో అరటి రైతులను అకాలవర్షం భారీగా నష్టపరిచిందన్నారు. నష్టం జరిగి వారం రోజులవుతున్నా ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమన్నారు.ప్రభుత్వం ముందుకు వచ్చి నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలని కోరారు. ఇందుకోసం తనవంతు కృషిచేస్తానని రైతులకు భరోసా కల్పించారు. కార్యక్రమంలో వైసీపీ బద్వేల్ నియోజకవర్గ బూత్ కన్వీనర్ల సమన్వయకర్త కె.రమణారెడ్డి, మండల కన్వీనర్ హనుమంతురెడ్డి, ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

## పెసర పంటకు మందు పిచికారి


● నష్టపోయానంటున్నరైతు



ఎండిపోయిన పెసర పంట

ఖాజీపేట, ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి): పది రోజుల్లో చేతికి పంట వస్తుందనుకున్న రైతు ఆశ నిరాశ అయింది. ఖాజీపేట మండల పరిధిలోని ఏటూరు గ్రామానికి చెందిన ఊసోళ్ల వీరభద్ర అనే రైతు ఒకటిన్నర ఎకరాల్లో పెసర పంట సాగు చేశారు. పంట మాత్రం ఆశాజనకంగా ఉండగా దోమ, పురుగు ఉందని ప్రొద్దుటూరుకు చెందిన ఓ ఫెర్టిలైజర్‌లో మందులు తెచ్చి 7వ తేదీన పిచికారి చేశారు. సాయంత్రానికి పంట ఎండిపోయినట్లు కనపడడంతో ఏమీ చేయలేక లబోదిబోమంటూ అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో సాగు చేసిన పెసర పంటను వ్యవసాయాధికారి నాగార్జున పరిశీలించారు. పంటకు పిచికారి చేసిన మందులను పరిశీలించి రైతుతో చర్చించారు. అనంతరం ఏవో మాట్లాడుతూ ఫెర్టిలైజర్ యజమానితో మాట్లాడడం జరిగిందని, అదే మందులను పెరసర పంటకు డెమో రూపంలో పిచికారి చేయిస్తామని ఆ పంట ఇదే విధంగా ఎండిపోతే రెండు పంటలకు నష్టపరిహారం చెల్లిస్తామని తెలిపారన్నారు. కాగా పంట నష్టపోయిన రైతుకు సాగు చేసిన పంటకు ఎంత ఖర్చు అయితే అంత దుకాణాదారుడి నుంచి నష్టపరిహారం ఇప్పించాలని ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి దస్తగిరిరెడ్డి డిమాండ్ చేశారు.


## ఎమ్మెల్యే పుట్టాసుధాకర్‌ను కలిసిన లక్ష్మి భరత్



ఎమ్మెల్యే పుట్టాని సత్కరిస్తున్న గోగు లక్ష్మి భరత్

మైదుకూరు రూరల్ ఏప్రిల్ 8(ఆంధ్రజ్యోతి) : మైదుకూరు మార్కెట్‌కమిటీ నూతన కార్యవర్గంలో చోటు దక్కించుకొన్న గోగు లక్ష్మి భరత్ మంగళవారం ఎమ్మెల్యే పుట్టా సుధాకర్‌యాదవ్‌ను ప్రొద్దుటూరులోని ఆయ ననివాసంలో కలిశారు. మార్కెట్ కమిటీలో డైరెక్టర్‌గా అవకాశం అందించిన ఎమ్మెల్యేకి శాలువను కప్పి, బొకే అందించి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కేసీ కెనాల్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ వైస్ చైర్మన్ తువగ చెంద్రాయిడు, జనసేన నాయకులు క్రిష్ణమూర్తి, అంజినే యులు, ప్రసాద్, రవి తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు ఇళ్లస్థలాలు, భూములు ఇవ్వాలి



నిరాహార దీక్షలో పాల్గొన్న సీపీఐ, ఏఐటీయూసీ నాయకులు

కొండాపురం, ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి) : అర్హులైన నిరుపేదలకు వెంటనే ఇళ్లస్థలాలు, భూములు ఇవ్వాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట వారు ఒకరోజు నిరాహారదీక్ష చేపట్టారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా వెంటనే పేదలకు గ్రామీణప్రాంతాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్లు ఇళ్లస్థలాలు ఇవ్వాలని కోరారు. అలాగే ఇంటినిర్మాణానికి రూ. ఐదు లక్షల ఇవ్వాలని ,రెండెకరాల సాగుభూమి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం తహసీల్దార్ గురప్పకు వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో సీపీఐ ఏరియా కార్యదర్శి ఎంవీసుబ్బారెడ్డి, మండల కార్యదర్శి మనోహర్‌బాబు, సీపీఐ,ఏఐటీయూసీ నాయకులు వెంకటరమణ, సుబ్బారావు, ప్రభుదాసు, ప్రసాదు పాల్గొన్నారు.